**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 219 | మంగళవారం, మార్చి 11, 2025 | ఎడిటర్: వేణుగోపాల్ రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2






## మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

**నారా లోకేశ్ చొరవతో మంగళగిరికి 2 ఎలక్ట్రిక్ బస్సులు**

**సీఎస్ఆర్ నిధుల కింద బస్సులు అందించిన మేఘా ఇంజినీరింగ్**

**ఎయిమ్స్ కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి**

మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ఉండవల్లి నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పిటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేశ్ దృష్టికి వచ్చింది. సీఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మేఘా ఇంజనీరింగ్ & ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను మంత్రి లోకేశ్ అభ్యర్థించారు. లోకేశ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన MEIL ఫౌండేషన్ రూ.2.4 కోట్ల విలువైన రెండు అత్యాధునిక Olectra 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి

(మిగతా 2వ పేజీలో)



## కేసీఆర్‌ను కొట్టింది నేనే.. గద్దె దింపిందీ నేనే!

**పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చింది నేనే**

**నాది ముఖ్యమంత్రి స్థాయి.. ఆయనది మాజీ సీఎం స్థాయి**

**విలేకరులతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు**

**కేసీఆర్ చెల్లని రూపాయి.. ఆయన గురించి మాట్లాడటం వృథా**

**బీఆర్ఎస్‌కు తెలంగాణతో సంబంధం లేదు**

**రాష్ట్ర అభివృద్ధి కోసం 39 సార్లు కాదు. 99 సార్లు అయినా ఢిల్లీకి వెళ్తా**

హైదరాబాద్: 'కేసీఆర్‌ను బండకేసి కొట్టింది నేనే.. పీసీసీ అధ్యక్షుడిగా ఉండి ఎన్నికల్లో ఓడగొట్టిందీ నేనే. గద్దె దింపింది నేనే..ఆ కుర్చిలో కూర్చుందీ నేనే. సీఎంగా ఉండి పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీకి గుండు సున్నా ఇచ్చింది నేనే. ప్రస్తుతం నాది ముఖ్యమంత్రి స్థాయి. ఆయనది మాజీ ముఖ్యమంత్రి స్థాయి..' అని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి అన్నారు. స్థాయి అంటే ఏంటని, ఎలా వస్తుందని ప్రశ్నించారు. 'ఉదయం నుంచి సాయంత్రం వరకు తాగితే స్థాయి వస్తుందా? డ్రగ్స్ పెట్టుకుని పార్టీలు చేసుకుంటే వస్తుందా?..' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోమవారం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసిన అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ బి.మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులతో కలిసి సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు జవాబిచ్చారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్‌లో ఎవరూ సరిపోరని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యల గురించి విలేకరులు ప్రశ్నించగా రేవంత్ స్పందించారు.

### కేసీఆర్‌కు ఇప్పుడు అసెంబ్లీకి వచ్చే స్థాయి లేదు

'కేసీఆర్‌కు ఇప్పుడు అసెంబ్లీకి వచ్చే స్థాయి లేదు. ఆయనకు, కొడుకు కేటీఆర్‌కు బలుపు తప్ప ఏమీ లేవు. ఆ కుటుంబానికి ఎందుకంత బరితెగింపో అర్థం కావడం లేదు. అయినా కేసీఆర్ చెల్లని రూపాయి. ఆయన గురించి మాట్లాడడం వృథా. బీఆర్ఎస్ చేసిన అప్పులు, తప్పుల కారణంగానే రాష్ట్రం ఈ పరిస్థితుల్లో ఉంది. రాష్ట్ర అభివృద్ధి కోసం 39 సార్లు కాదు. 99 సార్లు అయినా ఢిల్లీకి వెళ్తా. అయినా బీఆర్ఎస్‌కు తెలంగాణతో సంబంధం లేదు. అందుకే వాళ్లు ఎన్నికల్లో

(మిగతా 2వ పేజీలో)





## ప్రణయ్ హంతకుడికి ఉరి

**పరువు హత్య కేసులో ఒకరికి మరణశిక్ష, ఆరుగురికి జీవిత ఖైదు**

**2018లో ప్రణయ్, అమృత వర్షిణి ప్రేమ వివాహం**

**కులాలు వేరుకావడంతో రగిలిపోయిన అమృత తండ్రి మారుతీరావు**

**కోటి సుపారీ ఇచ్చి ప్రణయ్ హత్య.. ఆధారాలతో కేసు నమోదు**

**2020లోనే ఆత్మహత్య చేసుకున్న మారుతీరావు..**

**ప్రణయ్‌ను నరికిన సుభాష్‌శర్మకు మరణశిక్ష..**

**హత్యకు ప్లాన్ చేసిన, తోడ్పడిన మరో ఆరుగురికి జీవిత ఖైదు**

**78 మంది సాక్షుల విచారణ, 523 పేజీలతో తీర్పు**

నల్లగొండ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన దళిత యువకుడు పెరుమాళ్ల ప్రణయ్ పరువు హత్య కేసులో తుది తీర్పు వెలువడింది. ఐపీసీ సెక్షన్ 302, 129 (బీ), 109 ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ కింద నిందితులకు శిక్షలు ఖరా రు చేస్తూ.. నల్లగొండ రెండో అదనపు జిల్లా జడ్జి, ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి రోజా రమణి సోమవారం తీర్పు ఇచ్చారు. ప్రధాన నిందితుడు (ఏ1) తిరునగరు మారుతీరావు నాలుగేళ్ల కింద ఆత్మహత్య చేసుకోగా..

(మిగతా 2వ పేజీలో)



## ఉప రాష్ట్రపతి జగదీప్ దన్కర్ త్వరగా కోలుకోవాలి ::: ప్రధాని



## వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైతే.. ఏ దశలో ఉన్నా రద్దు చేస్తాం: మంత్రి పొంగులేటి

**అనర్హులకు ఇళ్లు మంజూరు చేస్తే రద్దు చేస్తామని స్పష్టీకరణ**

**దరఖాస్తుల నుండి అర్హులైన వారిని ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టాలని సూచన**

**ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్న మంత్రి**



## రియల్ బ్రోకర్లతో రేవంత్ స్కాం

**ఎఫ్ఎస్ఐపై పరిమితులు విధించి టీడీఆర్‌కు డిమాండ్ పెంచే కుట్ర**

**ఇన్‌సైడ్ ట్రేడింగ్ లాంటి ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ విచారణ జరపాలి**

**కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారన్న రాహుల్ వ్యాఖ్యలు రేవంత్‌ను ఉద్దేశించినవే**

**బీసీ రిజర్వేషన్లపై సీఎంకు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ఆమరణ దీక్ష చేయాలి**

**గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారు**

**మీడియాతో ఇష్టాగోష్టిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్: నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్ల అండతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ. వేల కోట్ల భారీ కుంభకోణానికి తెరలేపుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఆరోపించారు. త్వరలో హైదరాబాద్‌లో

(మిగతా 2వ పేజీలో)

## ఈసీ తీరుపై... అన్నీ అనుమానాలే!

**లోక్‌సభలో విపక్షాల ఆందోళన.. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు**

**నకిలీ కార్డులు, అడ్డగోలు తొలగింపులు.. ఎన్నికల ప్రక్రియపైనే నీలినీడలు: రాహుల్**

**దేశవ్యాప్తంగా అనుమానాలున్నట్టు వెల్లడి.. సభలో పూర్తిస్థాయి చర్చకు డిమాండ్**

**తప్పిదాలను ఈసీయే ఒప్పుకుంది: ఖర్గే.. ఎన్నికల ప్రక్రియను ప్రహసనంగా మార్చారు**

**దుయ్యబట్టిన ఆప్, ఆర్జేడీ, ఎస్పీ, బీజేడీ.. ఈసీపై కఠిన చర్యలు తీసుకోవాలి: టీఎంసీ**

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితా అవకతవకలు, నకిలీ ఓటర్ కార్డులు, ఓటర్ల సంఖ్యలో అనూహ్య పెరుగుదల, ఇష్టారాజ్యంగా ఓటర్ల తొలగింపు తదితర అంశాలను కాంగ్రెస్‌తో పాటు విపక్ష పార్టీలన్నీ సోమవారం లోక్‌సభలో లేవనెత్తాయి. వీటిపై సందేహాలు, నానాటికీ దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న ఆరోపణలు మొత్తం ఎన్నికల ప్రక్రియ సమగ్రతనే ప్రశ్నార్థకంగా మార్చాయంటూ ఆందోళన వెలిబుచ్చాయి. పైగా వీటిపై కేంద్ర ఎన్నికల సంఘం అరకొర స్పందన మరిన్ని అనుమానాలకు తావిస్తోందన్నాయి. కనుక ఈ మొత్తం అంశంపై లోక్‌సభలో పూర్తిస్థాయి చర్చ జరగాల్సిందేనని డిమాండ్ చేశాయి. ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ జీరో అవర్లో ఈ అంశాన్ని లేవనెత్తారు. ఇది ప్రతిపక్షాలన్నీ ముక్త కంఠంతో చేస్తున్న డిమాండని ఆయన స్పష్టం చేశారు. స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ ఓటర్ల జాబితాను కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేస్తుందా అని ప్రశ్నించారు.

"కేంద్రం తయారు చేయదన్నది నిజమే. కానీ ఇవన్నీ మొత్తం ఎన్నికల ప్రక్రియపైనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అందుకే ఈ అంశంపై సవివరమైన చర్చకు మేం డిమాండ్ చేస్తున్నాం" అని రాహుల్ బదులిచ్చారు. "ఓటర్ల జాబితాల విశ్వసనీయతను దేశవ్యాప్తంగా విపక్ష పార్టీలన్నీ ప్రశ్నిస్తున్నాయి. మహారాష్ట్రతో సహా ప్రతి రాష్ట్రంలోనూ ప్రతిపక్షాలు దీనిపై అనుమానాలు లేవనెత్తాయి" అని గుర్తు చేశారు. ఇది చాలా తీవ్రమైన అంశమంటూ సమాజ్‌వాదీ, ఆర్జేడీ, బిజూ



జనతాదళ్, ఆప్ కూడా గొంతు కలిపాయి. దీన్ని పార్లమెంటు చర్చకు స్వీకరించాల్సిందేనని పట్టుబట్టాయి. తృణముల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితా అంశాన్ని జీరో అవర్‌లో లేవనెత్తారు. "ఓటర్ల ఫొటో గుర్తింపు కార్డు నంబర్లలో నకిలీల సమస్య దశాబ్దాలుగా ఉంది. కానీ పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆందోళన అనంతరమే కేంద్ర ఎన్నికల సంఘం దీనిపై స్పందించింది. సమస్యను మూడు నెలల్లో పరిష్కరిస్తామని ప్రకటించింది" అంటూ దృష్టికి తెచ్చారు. అంటే ఇంతకాలంగా తప్పిదాలు జరుగుతూ వస్తున్నట్టే కదా అని

(మిగతా 2వ పేజీలో)

# కేసీఆర్‌ను కొట్టింది నేనే.. గద్దె దింపిందీ నేనే!

పోటీ చేయడం లేదు. రాష్ట్రానికి ఏమీ జరగొద్దని ఆ పార్టీ నేతలు కోరుకుంటున్నారు. స్పైడర్ సినిమాలో విలన్ తరహాలో రాష్ట్రంలో ఎవరైనా చనిపోతే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు సంబరపడుతూ, తీన్మార్ డ్యాన్సులు చేస్తున్నారు.

**యూజ్‌లెస్ ఫెలో మాట్లాడే మాటలు పట్టించుకోవద్దు**

కేసీఆర్ పదేళ్లలో చేయలేని పనులు మేము 14 నెలల్లో చేశాం. కాళేశ్వరం, మేడిగడ్డలు లేకుండానే రికార్డు స్థాయిలో పంటలు పండించాం. అయినా రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పి రొయ్యల పులుసు తిన్నోళ్లు ఎవరు? యూజ్‌లెస్ ఫెలో, హౌలేగాడు మాట్లాడే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదు. బీజేపీకి హరీశ్‌రావు లొంగిపోయాడు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పని చేయాలని, కాంగ్రెస్‌ను ఓడించాలనే ఉద్దేశంతోనే డబ్బులు పంచి మరీ బీజేపీకి హరీశ్‌రావు ఓట్లు వేయించాడు..' అని రేవంత్ ఆరోపించారు.

**నిధులు ఏ రూపంలో వచ్చినా లెక్కబెడదాం**

'తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి వచ్చిన నిధులపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చర్చకు సిద్ధం కావాలి. 2014 జూన్ 2 నుంచి పన్నుల రూపంలో తెలంగాణ నుంచి కేంద్రానికి ఎన్ని నిధులు వెళ్లాయి? మళ్లీ కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎన్ని నిధులు తిరిగి వచ్చాయి? ఏ రూపంలో వచ్చినా సరే లెక్కపెడదాం. నేను, మా ఉప ముఖ్యమంత్రి భట్టి వస్తాం. కిషన్‌రెడ్డితో పాటు ఎవరినైనా రమ్మనండి. చర్చిద్దాం. తెలంగాణ నుంచి వెళ్లిన దానికంటే కేంద్రం నుంచి ఒక్క రూపాయి ఎక్కువ వచ్చినా అక్కడే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తా..' అని సీఎం సవాల్ చేశారు.

**ఎక్కువ సాగుతోనే నీటికి ఇబ్బందులు**

'గత పదేళ్ల కాలంలో కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక మా నడ్డి విరుగుతోంది. అయినప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఎప్పుడైనా యాసంగిలో 35%-%40 లక్షల ఎకరాలు సాగవుతుంది. కానీ ఈసారి రాష్ట్రంలో ఏకంగా 55 లక్షల ఎకరాలు సాగయింది. అందుకే అక్కడక్కడా నీటికి ఇబ్బందులు వస్తున్నాయి. అయినా ఏ రిజర్వాయర్ నుంచి ఏ మేరకు ఎప్పుడు నీళ్లు ఇవ్వాలన్న దానిపై అధికారులు ఎప్పుడో షెడ్యూల్ సిద్ధం చేశారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో అన్ని చర్యలు తీసుకున్నాం. మహారాష్ట్ర నుంచి వచ్చే అనుమతులను బట్టి తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణం పనులు ఉంటాయి.

**రిజల్ట్స్ వేరు..రిజర్వేషన్లు వేరు**

కృష్ణమాదిగ బీజేపీ నేతలు మాట్లాడినట్టు మాట్లాడుతున్నారు. రిజల్ట్స్ వేరు, రిజర్వేషన్లు వేరు. గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లలో పేర్కొన్న రూల్ ఆఫ్ రిజర్వేషన్ల మేరకు ఇప్పుడు ఫలితాలు ప్రకటిస్తున్నాం. పాత నిబంధనలను మేము మార్చలేం. కొత్తగా నోటిఫికేషన్లు ఇస్తే అందరికీ న్యాయం చేస్తాం..' అని ముఖ్యమంత్రి చెప్పారు.

**కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడ?**

'రీజనల్ రింగు రోడ్డు ఇచ్చామంటూ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని మోదీ చెప్పిన మాటను నిలబెట్టుకోవాలి. నేను మెట్రో తెచ్చానని కిషన్‌రెడ్డి అంటున్నాడు. హైదరాబాద్‌లో జైపాల్‌రెడ్డి తెచ్చిన మెట్రో కనపడుతోంది కానీ కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది? కేంద్రం నుంచి రావాల్సిన ప్రాజెక్టులపై ఉప ముఖ్యమంత్రి భట్టి నిర్వహించిన సమావేశానికి రమ్మంటే సమయం లేదని కిషన్‌రెడ్డి చెప్పారు. మరి కేంద్రమంత్రి ఖట్టర్ సికింద్రాబాద్‌లో నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాల సమీక్షకు ఎందుకు వెళ్లలేదు? కేంద్రమంత్రి ఖట్టర్ కూడా కిషన్‌రెడ్డిని హడావుడిగా పిలిచాడా? కేసీఆర్ ఫీలవుతాడనే ఆ సమావేశానికి కిషన్‌రెడ్డి వెళ్లలేదు. కేసీఆర్ చెప్పిన చదువు మా దగ్గర చెపితే ఎలా?..' అని రేవంత్ అన్నారు.

# ప్రణయ్ హంతకుడికి ఉరి

ఏ2గా ఉన్న సుభాష్ కుమార్‌శర్మకు మరణశిక్ష విధించారు. ఏ3గా ఉన్న మహ్మద్ అజ్గర్‌అలీ, ఏ4 మహ్మద్ అబ్దుల్ బారీ, ఏ5 అబ్దుల్ కరీం, ఏ6 తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 సముద్రాల శివ, ఏ8 ఎంఏ నిజాంలకు జీవిత ఖైదు విధించారు. 2018 సెప్టెంబర్ 14న ప్రణయ్ హత్యకు గురవగా.. సుమారు ఆరున్నరేళ్ల విచారణ తర్వాత నిందితులకు శిక్ష పడింది.

**కూతురి ప్రేమ వివాహాన్ని తట్టుకోలేక..**

మిర్యాలగూడ పట్టణానికి చెందిన వ్యాపారి, వైశ్య సామాజిక వర్గానికి చెందిన తిరునగరు మారుతీరావు, గిరిజ దంపతులకు అమృత వర్షిణి ఒక్కరే కూతురు. పట్టణంలోని ముత్తిరెడ్డికుంటలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పెరుమాళ్ల బాలస్వామి, ప్రేమలత దంపతుల కుమారుడు పెరుమాళ్ల ప్రణయ్. ఇద్దరూ మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నప్పటి నుంచి ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో 2018 జనవరి 30న హైదరాబాద్‌లోని ఆర్య సమాజ్‌లో వివాహం చేసు కున్నారు. అక్కడి నుంచి నేరుగా నల్లగొండ ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. తన తండ్రి మారుతీరావు నుంచి రక్షణకల్పించాలని అమృత వర్షిణి పోలీసులను కోరారు. దీని తో పోలీసులు ప్రణయ్, అమృత ఇద్దరి తల్లి దండ్రులను మిర్యాలగూడ డీఎస్పీ కార్యాలయానికి పిలిపించి కౌన్సెలింగ్ చేశారు. అనంతరం అమృత ప్రణయ్‌తో కలసి ముత్తిరెడ్డికుంటలోని ఇంటికి వెళ్లారు.తర్వాత ప్రణయ్ కుటుంబం ఆధ్వర్యంలో వారు వివాహ రిసెప్షన్ చేసుకున్నారు.

సుపారీ గ్యాంగ్‌తో హత్య..: కూతురు ప్రేమ వివాహం, పట్టణంలోనే రిసెప్షన్ చేసుకోవడాన్ని చూసి మారుతీరావు తట్టుకోలేకపోయారు. ప్రణయ్‌ను చంపాలని నిర్ణయించుకున్నారు. సుపారీ గ్యాంగ్‌కు రూ.కోటి ఇచ్చి ప్రణయ్ హత్యకు ప్లాన్ చేశారు. అప్పటికే అమృత, ప్రణయ్ వివాహమై 8 నెలలు గడిచింది. అమృత 5 నెలల గర్భిణి కూడా. 2018 సెప్టెంబర్ 14న ప్రణయ్ తల్లితో కలసి అమృతను మెడికల్ చెకప్ కోసం పట్టణంలోని జ్యోతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆస్పత్రి నుంచి బయటికి వస్తుండగా.. అప్పటికే అక్కడ మాటు వేసి ఉన్న బిహారీ సుపారీ కిల్లర్ సుభాష్ కుమార్ శర్మ కత్తితో ప్రణయ్‌పై దాడి చేశాడు. అజ్గర్ అలీ, నిజాం అతడికి సాయం చేశారు. ప్రణయ్ ఘటనా స్థలంలోనే ప్రాణాలు వదిలాడు.

**1,200 పేజీలతో చార్జిషిట్..**

ప్రణయ్ పరువు హత్య అప్పట్లో జాతీయ స్థాయిలో కలకలం రేపింది. ఆ సమయంలో నల గొండ ఎస్పీగా ఉన్న ఏవీ రంగనాథ్ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఆయన ఆదే శాల మేరకు.. ఆస్పత్రిలోని సీసీ ఫుటేజీ ఆధారంగా మిర్యాలగూడ పోలీ సులు కేసు దర్యాప్తు చే పట్టారు. 4 రోజుల్లోనే నిందితులను అరెస్టు చేశారు. 9 నెలల పాటు దర్యాప్తు చేసి, 78 మంది సాక్షులను ప్రశ్నించి 2019 జూన్ 19న 1,200 పేజీలతో చార్జిషిట్‌ను దాఖలు చేశారు. 8 మందిని నిందితులుగా చేర్చారు. అయితే ఈ కేసులో ప్రధాన నిందితుడైన మారుతీరావు 2020 మార్చి 8న హైదరాబాద్‌లోని ఆర్యవైశ్య భవన్‌లోని గదిలో ఆత్మహత్య చేసుకున్నారు.

**సుదీర్ఘ విచారణ అనంతరం..**

ఈ కేసులో విచారణ సుదీర్ఘంగా జరిగింది. తాజాగా సోమవారం కోర్టు తుది తీర్పు వెల్లడించింది. ఏ2 సుభాబ్‌కుమార్ శర్మకు న్యాయమూర్తి ఐపీసీ సెక్షన్ 302, ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్, సెక్షన్ 27 (3), ఆయుధ నిరోధక చట్టం కింద మరణశిక్ష విధించారు. హత్యలో పాలుపంచుకున్న ఏ3 అజ్గర్ అలీ, ఏ4 మహ్మద్ అబ్దుల్ బారీ, ఏ5 మహ్మద్ అబ్దుల్ కరీం, ఏ6 మారుతీరావు తమ్ముడు తిరునగరు శ్రవణ్‌కుమార్, ఏ7 మారుతీరావు కారు డ్రైవర్ సముద్రాల శివ, ఏ8 ఆటోడ్రైవర్ ఎంఏ నిజాంలకు ఐపీసీ 302 రెడ్‌విత్ 120 (బీ), 109, ప్రివెన్షన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కింద జీవిత ఖైదు విధించారు. ఇక రూ.10 వేల నుంచి రూ.15 వేలు జరిమానాలు చెల్లించాలని, లేదంటే 4 నెలలు జైలుశిక్ష అనుభవించాలని జడ్జి తీర్పులో వెల్లడించారు. కోర్టు వద్ద తీవ్ర ఉద్రిక్తత: ప్రణయ్ హత్య కేసులో సోమవారం తుది తీర్పు వెలువడు తుందని తెలిసిన ప్రజా సంఘాల నాయ కులు, ప్రజలు పెద్ద సంఖ్యలో కోర్టు వద్దకు వచ్చారు. దీనితో పోలీసులు భారీగా బందో బస్తు ఏర్పాటు చేశారు. న్యాయవాదులు, సిబ్బంది, నిందితుల కుటుంబ సభ్యులను మాత్రమే కోర్టు లోపలికి అనుమతించారు. న్యాయమూర్తి తీర్పు వెలువరించాక.. నింది తుల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మయ్యారు. తన తండ్రి ఎలాంటి నేరం చేయలేదని, అయినా శిక్ష పడిందంటూ.. తిరునగరు శ్రవణ్‌కుమార్ కూతురు శ్రుతి బోరున విలపించింది. కాగా.. కోర్టు తీర్పు పరువు హత్యలకు పాల్పడే వారికి చెంప పెట్టు వంటిదని ప్రణయ్ హత్య కేసును వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దర్శనం నర్సింహ పేర్కొన్నారు.

**అమృతకు బాసటగా కౌసల్య**

మిర్యాలగూడ అర్బన్: ప్రణయ్ హత్య ఘటన జాతీయ స్థాయిలో సంచలనం రేప దంతో.. ఇదే తరహాలో బాధితురాలిగా మారిన తమిళనాడు మహిళ కౌసల్య మిర్యాలగూడకు వచ్చి అమృతకు బాసట గా నిలిచారు. కౌసల్య గతంలో శంకర్ అనే యువకుడిని ప్రేమించి కులాంతర వివా హం చేసుకుంది. ఇది తట్టుకోలేని కౌసల్య తండ్రి.. శంకర్‌ను హత్య చేయించాడు. తన భర్త మృతికి కారణమైన వారిని శిక్షించాలంటూ పోరాటం చేసిన కౌసల్య నిందితులకు శిక్షపడేలా చేసింది. ప్రణయ్ ఘటన విషయం తెలిసి మిర్యాలగూడకు వచ్చింది. తనకు జరిగిన అన్యాయం, ఆ కేసులో నిందితులకు పడిన శిక్షలను అమృతకు వివరించి ధైర్యం చెప్పింది. తమిళ నాడులోని కేసుకు సంబంధించిన ఫైల్ కాపీని సైతం ఆమె ఇక్కడి పోలీసులకు అందజేసినట్టు సమాచారం.

కేరళ ఎంపీ డిమాండ్‌తో..: కేరళకు చెందిన దళిత సోషల్ ముక్తి మంచ్ జాతీయ నాయకుడు, ఎంపీ సోం ప్రసాద్ మిర్యాల గూడకు వచ్చి.. అమృతను పరామర్శించారు. దేశంలో పరువు హత్యలను నివారించడానికి ప్రణయ్ చట్టం తేవాలని ఆయన పార్లమెంట్ సమావేశాల్లో డిమాండ్ చేశారు. దానితో ఈ అంశంపై జాతీయ స్థాయిలో చర్చ జరిగింది.




## ఆర్థిక ఇబ్బందులకు కుటుంబం బలి!

### ఫ్యాన్‌కు ఉరి వేసుకుని దంపతుల బలవన్మరణం
### ఇద్దరు పిల్లలకు విషమిచ్చినట్లుగా అనుమానం
### హైదరాబాద్ హబ్సిగూడలో విషాద ఘటన
### మృతుల స్వస్థలం నాగర్‌కర్నూల్ జిల్లా మోకురాల

లాలాపేట (హైదరాబాద్): ఆర్థిక ఇబ్బందులకు నలుగురు సభ్యుల కుటుంబం బలైన విషాద సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీసు స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న భార్యాభర్తలు, అంతకుముందు తమ ఇద్దరు పిల్లలకు విషం ఇచ్చినట్లుగా అనుమానిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం మోకురాలకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి (40), కవితారెడ్డి (35) దంపతులు హబ్సిగూడ మహేశ్వర్‌నగర్‌లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ సమీపంలోని ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. వారికి తొమ్మిదో తరగతి చదువుతున్న శ్రీతరెడ్డి (13), ఐదవ తరగతి చదువుతున్న విశ్వంత్‌రెడ్డి (10) అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. చంద్రశేఖర్‌రెడ్డి గతంలో నారాయణ కళాశాలలో లెక్చరర్‌గా పని చేశాడు. గత ఆరు నెలల నుంచి ఉద్యోగం లేకపోవడంతో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. సోమవారం రాత్రి సమీపంలో ఉండే బంధువులు ఫోన్ చేస్తే దంపతులు ఎత్తలేదు. దీంతో అనుమానం వచ్చి ఇంటికి రాగా చంద్రశేఖర్‌రెడ్డి, కవితారెడ్డి చెరొక గదిలో సీలింగ్ ఫ్యాన్లకు చున్నీతో ఉరి వేసుకుని కన్పించారు. ఓ గదిలో మంచంపై పిల్లలిద్దరూ చనిపోయి కన్పించారు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఓయూ పోలీసులు, నలుగురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. శ్రీత అబిడ్స్‌లోని ఫిట్జీ స్కూల్లో, విశ్వంత్ హబ్సిగూడలోని జాన్సన్ గ్రామర్ స్కూల్లో చదువుతున్నట్లు తెలిసింది.

## ఈసీ తీరుపై.. అన్నీ అనుమానాలే!

ఆయన ప్రశ్నించారు. "బెంగాల్, హరియాణాల్లో నకిలీ ఓటరు కార్డులు దొరికాయి. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఓటర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోయింది. దానిపై అందరూ ప్రశ్నలు లేవనెత్తారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలప్పుడూ ఇలాగే జరిగింది. ఇవన్నీ తీవ్రమైన లోటుపాట్లే. వచ్చే ఏడాది బెంగాల్, అసోం అసెంబ్లీ ఎన్నికలున్నందున ఆలోపే ఓటర్ల జాబితాలను పూర్తిగా సవరించాలి" అని డిమాండ్ చేశారు. ఈ తప్పిదాలపై దేశ ప్రజలకు ఈసీ బదులివ్వాల్సిందేనన్నారు. ఈ అంశంపై సమగ్ర చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష సభ్యులు నిరసనలతో హోరెత్తించారు. ఎన్నికల నిర్వహణలో ఈసీ పక్షపాతరహితంగా వ్యవహరించాలని సమాజ్‌వాదీ సభ్యుడు ధర్మేంద్రయాదవ్ అన్నారు. "మహారాష్ట్రలో నెలల వ్యవధిలోనే కొత్తగా లక్షలాది ఓటర్లు ఎలా పుట్టుకొచ్చారు? ఢిల్లీలోనూ అదే జరిగింది. 2022లో యూపీలోనూ ఇదే చేశారు" అని ఆరోపించారు.

రాజ్యసభలోనూ... రాజ్యసభలో కూడా జీరో అవర్లో ఈ అంశాన్ని లేవనెత్తేందుకు విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రయత్నించారు. డిప్యూటీ చైర్మన్ హరివంశ్ అందుకు అనుమతివ్వలేదు. దీనితో పాటు డజనుకు పైగా అంశాలపై 267వ నిబంధన కింద చర్చకు డిమాండ్ చేస్తూ విపక్షాలు ఇచ్చిన నోటీసులన్నింటినీ తిరస్కరిస్తున్నట్టు ప్రకటించారు. దీన్ని నిరసిస్తూ కాంగ్రెస్‌తో పాటు విపక్షాలన్నీ వాకౌట్ చేశాయి.

"మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య ఆర్నెల్లలోనే ఓటర్ల సంఖ్య భారీగా పెరిగిపోయింది. ఇదెలా సాధ్యం? దీనిపై కాంగ్రెస్‌తో పాటు విపక్షాలు లేవనెత్తిన ప్రశ్నలకు ఈసీ వద్ద సమాధానమే లేదు. ఓటింగ్ ప్రక్రియ కోసం ఉపయోగించిన ఫొటో ఓటర్ల జాబితాను ఎక్సెల్ ఫార్మాట్‌లో మాకు అందజేయాలని డిమాండ్ చేస్తే ఈసీ నేటికీ స్పందించనే లేదు. దేశవ్యాప్తంగా ఓటర్ల పేర్లను ఇష్టారాజ్యంగా తొలగించడం, డూప్లికేట్ ఈపీఐసీ నంబర్ల వంటి తీవ్ర తప్పిదాలు, లోటుపాట్లు ఇష్టారాజ్యాంగా చోటుచేసుకుంటున్నాయి. ఇవన్నీ ఎన్నికల ప్రక్రియ తాలూకు సమగ్రతనే సవాలు చేస్తున్నాయి. పైగా ఈ తప్పిదాలను స్వయంగా ఈసీయే అంగీకరించింది. కనుక వీటన్నింటిపై పార్లమెంటులో చర్చ జరగాల్సిందే. అందుకు మోదీ సర్కారు అంగీకరించాల్సిందే" అంటూ అనంతరం ఖర్గే ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తద్వారా ప్రజాస్వామ్యంపై, రాజ్యాంగంపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలన్నారు. దేశంలో ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో కేంద్ర ఎన్నికల సంఘం కొన్నేళ్లుగా ఘోరంగా విఫలమవుతోందని అంతకుముందు టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ సభలో దుయ్యబట్టారు. ఇందుకు ఈసీపై తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "డూప్లికేట్ ఓటర్ కార్డుల అంశాన్ని సీఎం మమతే తొలిసారి లేవనెత్తారు. దీనిపై ఈసీ ఇచ్చిన వివరణ ఎన్నికల నిర్వహణ నిబంధనలకే విరుద్ధంగా ఉంది" అని ఆరోపించారు. అనుమానాలన్నింటినీ నివృత్తి చేయాల్సిన బాధ్యత కేంద్రం, ఈసీపై ఉందని ఆప్ సభ్యుడు సంజయ్‌సింగ్ అన్నారు. ఇటీవలి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో హరియాణా పౌరులకు విచ్చలవిడిగా ఓటరు కార్డులిచ్చారని ఆరోపించారు. తద్వారా ఎన్నికల ప్రక్రియనే ప్రహసనంగా ఈసీ మార్చేసిందని దుయ్యబట్టారు. తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఈసీ ప్రయత్నిస్తోందని ఆర్జేడీ సభ్యుడు మనోజ్ ఝా ఆరోపించారు. "ఎన్నికల ప్రక్రియే పార్లమెంటు ఉనికికి ప్రాణం. ఎన్నికల అవకతవకలపై ఇక్కడ చర్చించేందుకు అవకాశమివ్వకపోతే ప్రజాస్వామ్యానికి అర్థమే లేదు" అన్నారు.

## ఉప రాష్ట్రపతి జగదీప్ దన్కర్
## త్వరగా కోలుకోవాలి: ప్రధాని

న్యూఢిల్లీ: భారత ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కర్ త్వరలో కోలుకోవాలని ప్రార్థించినట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. జగదీప్ అస్వస్థతకు గురికావడంతో ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రితో చికిత్స అందిస్తున్నారు. ఈరోజు(ఆదివారం) తెల్లవారుజామున దన్కర్ కు ఛాతీలో నొప్పి రావడంతో ఎయిమ్స్ కు తరలించి అత్యవసర చికిత్స అందించారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా ఎయిమ్స్ ఆస్పత్రికి వెళ్లి దన్కర్ ను పరామర్శించారు. దన్కర్ ఆరోగ్యం గురించి అక్కడ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. దన్కర్ త్వరగా కోలుకోవాలని మోదీ ఆకాంక్షించారు.రావాలని ప్రార్థించినట్లు మోదీ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. కాగా, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఆదివారం తెల్లవారుజామున ఆయనకు ఛాతి నొప్పితో బాధపడినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో, తెల్లవారుజామున 2 గంటలకు ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (%ూ××మీ%)కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజీవ్ నారంగ్ ఆధ్వర్యంలో ఆయనకు చికిత్సను అందిస్తున్నారు. ప్రస్తుతానికి ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్టు వైద్యబృందం తెలిపింది. ఇక, ధన్కర్ అస్వస్థత విషయం తెలిసిన వెంటనే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా.. ఎయిమ్స్‌కు వెళ్లి ఆయనను పరామర్శించారు.

## మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సులు
## ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు... పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో సింగిల్ ఛార్జింగ్ తో 150 కి.మీ. వరకు నడుస్తుంది. ఈ బస్సులు డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్, రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ , రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతా ప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ K.V. ప్రదీప్, ఎయిమ్స్ డైరక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ. కోటిరెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరైతే..
## ఏ దశలో ఉన్నా రద్దు చేస్తాం: మంత్రి పొంగులేటి

**అనర్హులకు ఇళ్లు మంజూరు చేస్తే రద్దు చేస్తామని స్పష్టీకరణ**

**దరఖాస్తుల నుండి అర్హులైన వారిని ఎంపిక చేసే ప్రక్రియ చేపట్టాలని సూచన**

**ఫిర్యాదులు వస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్న మంత్రి**

ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అనర్హులకు ఇళ్లు మంజూరైనట్లు గుర్తిస్తే, నిర్మాణం ఏ దశలో ఉన్నా వాటిని రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్ల కోసం గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని సూచించారు. జనవరి మూడో వారంలో నిర్వహించిన గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల నుండి అర్హులను ఎంపిక చేసే ప్రక్రియను చేపట్టాలని అన్నారు. అర్హులైన వారికి ఇళ్లను కేటాయించడంలో పకడ్బందీగా వ్యవహరించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. దరఖాస్తులు చేసినప్పుడే అర్హతలు నిర్ధారించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వలేదన్న ఫిర్యాదు వస్తే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## రియల్ బ్రోకర్లతో రేవంత్ స్కాం



ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ)పై పరిమితులు విధించడం ద్వారా ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్)కు కృత్రిమ డిమాండ్ పెంచే కుట్ర జరుగుతోందన్నారు. హైదరాబాద్‌లో టీడీఆర్‌లను ఎవరు అడ్డగోలుగా కొన్నారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆవరణలోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో కేటీఆర్ సోమవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'త్వరలో ఎఫ్ఎస్ఐపై పరిమితులను బూచిగా చూపి టీడీఆర్‌లను తిరిగి బిల్డర్లకు అడ్డగోలు ధరలకు అమ్మేందుకు రేవంత్ ముఠా సిద్ధంగా ఉంది. ఎఫ్ఎస్ఐపై ఉమ్మడి ఏపీలో వై.ఎస్. ప్రభుత్వం అవలంబించిన విధానాన్నే బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కొనసాగించింది. గతంలో టీడీఆర్ పద్ధతిలో రూ. వేల కోట్ల విలువచేసే 400 ఎకరాలను జీహెచ్ఎంసీ ప్రజావసరాల కోసం సేకరించింది. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లకుండా పౌరులకు ఉపయోగపడే ఈ విధానాన్ని రేవంత్ అక్రమ సంపాదనకు మార్గంగా ఎంచుకున్నాడు. ఇన్‌సైడ్ ట్రేడింగ్ లాంటి ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ విచారణ జరిపించాలి'అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**అవినీతి మార్గాలు తెలిసింది రేవంత్‌కే..**

'దేశ చరిత్రలో అవినీతి మార్గంలో డబ్బు సంపాదనకు అత్యధిక మార్గాలు తెలిసింది రేవంత్‌కే. ఆయన పాలనలో ప్రైవేటు దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయం తగ్గింది. కేంద్రంతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకోవడానికే రేవంత్ తరచూ ఢిల్లీ వెళు తున్నాడు. రేవంత్, కిషన్‌రెడ్డి దొంగాట ఆడుతూ జనం దృష్టిని మళ్లించే ప్రయత్నంలో ఉన్నారు. రేవంత్‌ను ఉద్దేశించే కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు'అని కేటీఆర్ పేర్కొన్నారు.

**'స్థానికం', ఉపఎన్నికల ఉద్దేశంతోనే మండలి ఎన్నికకు దూరం**

స్థానికసంస్థల ఎన్నికలు, 10 అసెంబ్లీ స్థానాల్లో ఉపఎన్నికలు వస్తాయనే ఉద్దేశంతోనే శాసనమండలి పట్టభద్రుల స్థానం ఎన్నికకు దూరంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. ఎమ్మెల్యేల బేరసారాలకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే రెండో అభ్యర్థిని మండలి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలపలేదని కేటీఆర్ చెప్పారు.

**అసెంబ్లీకి కేసీఆర్ హాజరవుతారు**

గవర్నర్ ప్రసంగంతోపాటు బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని కేటీఆర్ తెలిపారు. అయితే ప్రభుత్వంలో ఉన్న వారు మాట్లాడే పిచ్చిమాటలు, పనికిరాని మాటలు, బూతులు వినాల్సిన అవసరం కేసీఆర్‌కు లేదని ఒక కొడుకుగా, పార్టీ కార్యకర్తగా తన అభిప్రాయమన్నారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్ నేతలు, రేవంత్ ఆవగింజంత కూడా సరిపోరని వ్యాఖ్యానించారు.

**మళ్లీ ఫార్ములా-ఈ నోటీసులు రావచ్చు..**

ఈ నెల 16 నుంచి 27లోగా మళ్లీ తనకు ఫార్ములా-ఈ కేసు పేరిట విచారణ నోటీసులు రావచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. 'ఫార్ములా-ఈ'ని ప్రశ్నిస్తున్న వారు రూ. 200 కోట్లతో రేవంత్ ప్రభుత్వం నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు ఏం ఒరుగుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. బయటి దేశాల్లో జరుగుతున్న మరణాలను రేవంత్ తనకు అంటగట్టడం విడ్డూరమని.. తాను కేసీఆర్ అంత మంచివాడిని కానని వ్యాఖ్యానించారు. బీసీలకు రిజర్వేషన్లపై రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఆమరణ దీక్ష చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.



## సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి మార్చి10

ఈ సందర్భంగా చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం మాట్లాడుతూలి భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, మరియు సంఘ సంస్కర్తగా చేసిన సేవ ఆ ఘనత ఒక్క సావిత్రిబాయి పూలే దక్కుతుందని ,నిమ్న వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని ఆవిడ చేసిన సేవలను భూషణం కొనియాడారు. ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ 1848లో పూణేలో బాలికల కోసం పాఠశాలను సావిత్రిబాయి పూలే ప్రారంభించారనీ,ఒక సంఘ సంస్కర్తగా, ఉపాధ్యాయినిగా, రచయిత్రిగా పేరు పొందారనీ, బాలికల విద్య కోసం ఎంతగానో పని చేసారని కుల వివక్షతను నిర్మూలించడానికి కృషి చేసారని కాబట్టి ప్రతి ఒక్కరూ సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకొని ఆమె అడుగుజాడల్లో నడిచి అభివృద్ధి చెందాలని అనీష్ అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ టౌన్ కార్యదర్శ





## గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మార్చి 10.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతినెల పి యం యస్ యం ఏ. కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాల పంపిణీకి దాతలుగా ఆశ%శీ% నరసింహారెడ్డి ధర్మపత్ని లీలావతి, జడ్డు లక్ష్మారెడ్డి ధర్మపత్ని పద్మ, భవిరిశెట్టి రామారావు ధర్మపత్ని సీతామహాలక్ష్మి సహకారం అందించడం జరిగినది. అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ ఎం .రమ్య, డాక్టర్ కె. లక్ష్మీ మౌనిక వీరి చేతులు మీదుగా ప్రారంభించి ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిహెచ్ఓ. కే. మల్లయ్య, హెచ్ వి వెంకటమణి, హెల్త్ అసిస్టెంట్. ఎం. లాలు నాయక్, ఏ ఎన్ ఎస్, ఎం.ఎల్ హెచ్ పి ఎస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు, అన్నప్రసాద నారాయణ సేవా కార్యక్రమంలో చిన్ని లక్ష్మి, కందుకూరి దేవి, బొగ్గారపు పార్వతి, చిన్ని అనంతలక్ష్మి, భవనారి అనంతలక్ష్మి, గుండా ప్రసన్న, పల్లా పద్మ, భాను తేజ, గుండా గురువర్ధని తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాలలోని ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మాల ఐక్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కయ్య బుట్టి.



తెలుగు రాష్ట్రాలలోని ఎమ్మెల్యేల కోటలో తెలంగాణ రాష్ట్రం నుండి కాంగ్రెస్ పార్టీలోని దయాకర్ మరియు ఆంధ్రప్రదేశ్లోని తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థిగా ఎన్నిక కాబడిన మాల జాతి ముద్దుబిడ్డ మాజీ స్పీకర్ ప్రతిభ భారతి కూతురు అయినా కావలి గ్రీష్మ కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్సీ గా నామినేట్ అయినందుకు మాల ఐక్యవేదిక తరపున శుభాభినందనలు తెలుపుతూ అసెంబ్లీలో మన మాల జాతి కొరకు వారి అభ్యున్నతి కొరకు పోరాటం చేయవలసిందిగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు చేయవలసిందిగా తెలుపుకుంటూ మాలల సంక్షేమం కొరకు మాల కార్పొరేషన్ ద్వారా అత్యధిక నిధులు కేటాయింపు మరియు వినియోగం అయ్యే విధంగా చూడవలసిందిగా కోరుకుంటున్న మాల జాతి . తెలుగు రాష్ట్రాలలోని ఎమ్మెల్సీలుగా ఎన్నిక కాబడిన వారికి శుభాభినందనలు తెలుపుతున్న మాల ఐక్య వేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కయ్య బుట్టి..



## మంద కృష్ణ మాదిగ ను కలిసిన నారాయణ ముదిరాజ్

జనసముద్రంన్యూస్, మార్చి 10.

పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ని ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ ముదిరాజ్ కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలను గౌరవించిన ప్రధాని నరేంద్రమోడీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కోలా ఏడుకొండలు, మరియు ఉభయరాష్ట్రాల ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

# భూములు లేకపోతే జీవనోపాధి కోల్పోతాం: రైతులు



జనసముద్రంన్యూస్, మార్చి 10.పల్నాడు జిల్లా కారంపూడి మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామ వాసులు శనివారం జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ను కలిసి మా భూములు మాకు ఇప్పించాలి అంటూ వినతి పత్రం అందజేశారు. అనంతరం మంత్రి పల్నాడు జిల్లా ఇంచార్జ్ గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట పార్లమెంట్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి.. కలెక్టర్ ను కలిసి రైతులకి న్యాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం ఎదుట మాట్లాడుతూ.. కారంపూడి రెవెన్యూ అధికారులు ఈ భూమి ప్రభుత్వ భూమి అంటూ ఐదు చోట్ల నోటీసులు అంటించారని రైతులు తెలిపారు. గ్రామంలో సుమారు 800 ఎకరాల భూములు ఉన్నాయని తిరిగి ప్రభుత్వంకి అప్పగించాలంటూ నోటీసులో ఉందన్నారు. ఎన్నో ఏళ్ళుగా సాగు చేసుకుంటున్న భూములు అని తిరిగి ఇచ్చేయాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని గ్రామంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు భూములు వదిలేసి వెళ్ళమంటే మేము ఎక్కడికి వెళ్లాలంటూ మీడియా ముందు వాపోయారు. మేము ఆ పొలం చేసుకోకపోతే.. తినడానికి తిండి కూడా దొరకదు అన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి.. శాశ్వత పరిష్కారం చూపాలని రైతుల డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఈ పొలాలని నమ్ముకొని.. వేలాది కుటుంబాలు బతికాయి అని తెలిపారు. మమ్మల్ని పొలాలు వదిలేసి వెళ్ళమంటే.. మాకు చావు తప్ప మరొకటి దిక్కు లేదని వాపోయారు. రైతుల వెంట చప్పిడి రాము, భూసా. రామాంజనేయులు, నంబూరి సైదయ్య, కొంగర లక్ష్మీనారాయణ, నేలపాటి సాంబశివరావు, గాడి పత్తి పూర్ణ, చావా వీరాంజనేయులు, రైతులు, గ్రామస్తులు వెళ్లారు.

# మాచర్ల లో 'యువత పోరు' పోస్టర్లు ఆవిష్కరణ చేసిన పల్నాడు జిల్లా అధ్యక్షులు మాచర్ల మాజీ ఎమ్మెల్యే

### పిన్నెల్లి రామకృష్ణారెడ్డి.



జనసముద్రం న్యూస్ మాచర్ల వైఎస్ఆర్ సీపీ కార్యాలయం, మార్చి 10. విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన పల్నాడు జిల్లా నరసరావుపేట లో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు'వైసీపీ మాచర్ల కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించిన వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామ కృష్ణ రెడ్డి :ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్సీపీ నిలుస్తుంది. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు నరసరావుపేట లోని వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి 'యువత పోరు' ర్యాలీగా కలెక్టరేట్కు చేరుకుని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేయు కార్యక్రమం జరుగును. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాం రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లోనూ సరైన కేటాయింపులు చేయలేదు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారు. వైయస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించారు. డాక్టర్లు, ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. వైయస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోంది. తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలి. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు. వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న 'యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలి. మార్చి 12వ తేదీనే వైఎస్ఆర్సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా నరసరావుపేటలోని వైసీపీ జిల్లా కార్యాలయం లో జరుగును. కావున వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము.'యువత పోరు'లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నాం.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రం గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 10:-చెత్త నుండి సంపద తయారీ కేంద్రం గురించి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలిజిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో,జిల్లా పంచాయితీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన,గోరంట్ల గ్రామపంచాయతీ ఆర్గానిక్ వర్మీ కంపోస్ట్ స్టాల్స్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్,ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు,ఆర్టికల్చర్ అధికారి చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వర్మి కంపోస్టు ప్రతి రైతు తిలకించాలని తెలిపారు.ఇంటింటి నుండి చెత్తను సేకరించి,తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేస్తారు ఈ ఎరువు తిరిగి మన ఇండ్లలో చెట్లకు, పొలాలో పంటలకు వినియోగించబడును) మరియుపొడి చెత్తను పునర్వినియోగం చేయుటకు వివిధ రకాలుగా వేరు చేసి ఉపయోగిస్తారు.దీని వలన గ్రామం శుభ్రంగా ఉండడమే కాకుండా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించబడును.మరియు పర్యావరణ సంరక్షణ మరియు సంపద సృష్టించబడును తెలిపారు,ఈ కార్యక్రమంలో గోరంట్ల గ్రామపంచాయతీ ఆర్గానిక్ వర్మీ కంపోస్ట్ ప్రతినిధులు,గణేష్ సానిటరీ మేస్త్రి,సంజీవ్ నాయక్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పీ4 కార్యాచరణలో భాగస్వాములు కండి.

### ఆలోచనలు పంచుకోండి..మార్పునకు నాంది పలకండి

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 10: సమగ్రాభివృద్ధి లక్ష్యంగా సీఎం దా ర్శనికతకు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వం ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర-2047లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు పీ4 విధానం అమలుకు కసరత్తు జరుగుతోందని,ఈ ప్రయాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం సిపిఓ ఆధ్వర్యంలో %ూ%4 సంబంధించిన జిల్లా కలెక్టర్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్లోని 10 సూత్రాల్లో మొదటి సూత్రమైన శూన్యపేదరికం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్,ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్ (పీ4) విధానానికి ఉగాది నుంచి శ్రీకారం చుట్టనుందని, ప్రభుత్వం,దాతలు,ప్రజా భాగస్వామ్యంతో పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ఈ పీ4 విధానం అమలుకానుందని వివరించారు. సామాజికంగా, ఆర్థికంగా పైనున్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగునున్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా భాగస్వాములను చేయడం పీ4 విధాన మన్నారు.దీనిపై ప్రజల సూచనలు తీసుకుంటామన్నారు.క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి లేదా హెచ్‌టీటీపీఎస్, స్వర్ణాంధ్ర.ఏపీ.జీఓవీ.ఇన్/పీ4 లింక్ ద్వారా ఈనెల 25లోగా అభిప్రాయాలు తెలియజేస్తే మీ సలహాలను ప్రశం సిస్తూ ఒక ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆఫీస్ కుమార్,డి ఆర్ వో విజయ సారథి,ఆర్డీవో సువర్ణ,సిపిఓ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు న్యాయం జరిగే విధంగా చూస్తాం.... జిల్లా ఎస్పీ





పుట్టపర్తి,జన సముద్రం న్యూస్,మార్చి 10:-ఫిర్యాదులపై చట్టపరిధిలో విచారణ జరిపి తగు సమయంలో బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని 55,ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులకు సత్వరమే న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పీ ఆదేశించారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యాక్రమంలో కుటుంబ కలహాలు భూ సమస్యలు,సైబర్ మోసాలు,ఉదోగం ఇప్పిస్తానని మోసాలు,ఆస్థి పంపకాలలు వంటి వాటిపై ఫిర్యాదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు,మహిళా పిఎస్ డిఎస్పి ఆదినారాయణ,లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.





## పల్నాడు జిల్లా జన సముద్రం న్యూస్ గ్రంథాలయం అధికారి


నాలుగు రోజుల నుంచి గ్రంథాలయం అధికారి విధులకు హాజర అవటం లేదు పల్నాడు జిల్లా రాజుపాలెం అతను పై రాజుపాలెం మండలం పోలీస్ వారి చర్యలు తీసుకోవాల్సిందిగా ఎమ్మార్వో ని కోరుతున్నాము

## విజేత టీమిండియాకు అభినందనలు తెలియజేసిన గంధం మల్లయ్య



జనసముద్రంన్యూస్, మార్చి 10, వెల్దుర్తి మండలం.

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 లో విజేతగా నిలిచిన టీమిండియాకు వెల్దుర్తి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య తన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయం చరిత్ర లో నిలిచిపోతుందని, కష్టానికి తగిన ప్రతిఫలం దక్కిందని, ప్రతి ఒక్కరూ అద్భుతంగా ఆడటం వల్లే ఈ విజయం సాధించగలిగారని అన్నారు.







## చంద్రయ్య హత్య కేసును సిఐడి కి అప్పగించాలి : ఏపీ ప్రభుత్వం

జనసముద్రం న్యూస్, మార్చి 10, వెల్దుర్తి మండలం.

2022 జనవరి 13న పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో వైకాపా నేతలు టీడీపీ నాయకుడు చంద్రయ్య ను గొంతుకోసి హత్య చేయడం జరిగింది. అధికారంలో ఉన్న ప్రస్తుత ప్రభుత్వం చంద్రయ్య కేసు దస్త్రాన్ని వెంటనే తిరిగి పంపాలని, సిఐడి కి అప్పగించాలని కేసు రీ ఓపెన్ చేయాలని తొలుత నిర్ణయించడం జరిగినది. దీనిని బట్టి ఈ కేసును ఏపీ సిఐడితో విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. అప్పట్లో ప్రతిపక్ష హోదాలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు గుండ్లపాడు వచ్చి చంద్రయ్య పాడేమోయటం సంచలనం సృష్టించింది.



## విజయభారతి హైస్కూల్ నందు గణంగా గ్రాడ్యువేషన్ డే 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

జనసముద్రం న్యూస్ మదనపల్లె, 10 మార్చి 2025:-

పట్టణంలోని విజయభారతి పాఠశాల నందు సోమవారం పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నిశ్చిత సేతు ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఉదయం పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు సమావేశం నిర్వహించి గ్రాడ్యువేషన్ డే ని నిర్వహించి విధ్యార్థినీ, విధ్యార్థులకు వారి తల్లితండ్రుల సమక్షంలో మొమెంటో, పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఇరిగేషన్ ఎస్.సీ విఠల్ ప్రసాద్, ఇరిగేషన్ డీఈఈ ప్రతాప్, బీజేపి సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహా రెడ్డి, బ్యాంక్ ఆఫ్ బరోడా అసిస్టెంట్ మేనేజర్ కోటి రెడ్డి, డాక్టర్ అజ్మతుల్లా ఖాన్ లు హాజరయ్యారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సేతు స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం విధ్యార్థినీ విధ్యార్థులను ఉద్దేశించి అతిధులు మాట్లాడుతూ విజయభారతి పాఠశాలలో విధ్యాభ్యాసం చేసిన విద్యార్థులు ప్రపంచ నలుమూలల్లో ఎక్కడికి వెళ్లినా తమ ప్రతిభను చాటుతూ ఉన్నారని కొనియాడారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. ఈనెల 17వ తేదీ నుంచి ప్రారంభం కాబోయే 10వ తరగతి పరీక్షలను విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు బాగా రాసి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. పాఠశాలను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సత్యసాయి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ తో పాటు శాశ్వత భవనాలు నిర్మించండి

### సత్యసాయి జిల్లాకు తగినంత ప్రభుత్వ సిబ్బందిని కేటాయించండి .

### అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి, జన సముద్రం న్యూస్,మార్చి 10:-

సత్యసాయి జిల్లాకు శాశ్వతమైన ప్రభుత్వ భవనాలను కేటాయించాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సభ ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.శాసన సభ లో సోమవారం ప్రశోత్తరాల సందర్భంగా సత్యసాయి జిల్లా పుట్టపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ భవనాలు శాశ్వతంగా నిర్మించాలని,వాటికి స్థల సేకరణ చేసి ప్రభుత్వం ద్వారా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏప్రిల్ 4న 2022 నూతన జిల్లాలను ఏర్పాటు చేసింది.అయితే ప్రభుత్వ భవనాలు కానీ నిధులు కానీ ఎక్కడ నయా పైసా మంజూరు చేయలేదు. నూతన జిల్లాకు కనీసం తగినంత సిబ్బందిని కూడా కేటాయించలేదు.నూతన జిల్లాలకు స్థలాలను సేకరించి శాశ్వతమైన ప్రభుత్వ భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సభ ద్వారా సంబంధిత మంత్రిని ప్రత్యేకంగా కోరారు.సత్యసాయి జిల్లాలో కొత్తగా ఏర్పాటు అయిన కలెక్టరేట్ ఇతర భవనాలు సత్తసాయి ట్రస్ట్ భవనాలలో కొనసాగుతున్నాయని ప్రత్యేకంగా గుర్తు చేశారు ప్రభుత్వం త్వరగా జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్ తోపాటు సుమారు 52 డిపార్ట్మెంట్లో కార్యాలయాలను నిర్మించి వాటికి తగినంత సిబ్బందిని ఆ కార్యాలయాల్లో మౌలిక వసతులను కల్పించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని కోరారు.నూతన జిల్లాలకు ప్రభుత్వ భవనాలు స్థల సేకరణ సిబ్బంది కొరతపై ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తప్పకుండా వాటికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని సంబంధిత మంత్రి హామీ ఇచ్చారు.

# మాచర్ల లో 'యువత పోరు' పోస్టర్లు ఆవిష్కరణ

### విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన పల్నాడు జిల్లా నరసరావుపేట లో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు'



జనసముద్రంన్యూస్, మార్చి 10, మాచర్ల.పల్నాడు జిల్లా మాచర్ల వైసీపీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం వైసీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామ కృష్ణ రెడ్డి పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్సీపీ నిలుస్తుంది. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు నరసరావుపేట లోని వైసీపీ జిల్లా కార్యాలయం నుంచి 'యువత పోరు' ర్యాలీగా కలెక్టరేట్ కి చేరుకొని జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేయు కార్యక్రమం జరుగుతుంది. కావున విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాం అన్నారు.రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లోనూ సరైన కేటాయింపులు చేయలేదు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారు. వైయస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించారు. డాక్టర్లు, ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. వైయస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోంది. తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలి. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు. వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న 'యువత పోరు'లో అందరూ భాగస్వాములు కావాలి. మార్చి 12వ తేదీనే వైఎస్ఆర్సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా నరసరావుపేటలోని వైసీపీ జిల్లా కార్యాలయం లో జరపటం జరుగుతుందని, కావున వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొనవలసిందిగా కోరుచున్నాము. ఈ 'యువత పోరు'లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

# కుటుంబ సభ్యులు సంతకాలు లేనిదే...!!వారసత్వపు ఆస్తులు రిజిస్ట్రేషన్.

### బాధిత రైతులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్న వైనం.





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 10 జన సముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లి మండలం బొమ్మ వరం రెవిన్యూ పొలం సర్వేనెంబర్ 9 3 7, 9 38, 9 3 9, వాళ్ల నెంబర్లలో దాదాపు పది ఎకరాలు భూమి రాజంపేట మండలం మునక్కాయ పల్లి గ్రామ వాసైన పృథ్వీ రాజు సంగరాజు రాఘవ రాజు అనే వ్యక్తిని మోసం చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు ఈ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లో వీరి కుటుంబ సభ్యులు పిల్లలు గానీ వారి భార్య గాని సంఘరాజు రాజ్యలక్ష్మి ఎవరు సంతకాలు చేయకుండా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు సుబ్బరాగవరాజు సొంతంగా సంపాదించుకున్న ఆస్తి కాదని అది వారసత్వం పిత్రార్జితం భూములు కాబట్టి వారి మనవాళ్లకు వారి కుటుంబ సభ్యులకు చెల్లుతుందని వారి మరణాంతరం వారి భార్య ఆయన సంఘ రాజు రాజ్యలక్ష్మి అను నాకు సంక్రమిస్తుందని తాసిల్దారు వారు కూడా పట్టాదారు పాసుబుక్ ఇవ్వడం జరిగిందన్నారు ఖాతా నెంబర్ 124 3 పాస్ బుక్ నెంబర్ 118 4 ఆర్ 0 0 21 8 గా ఉన్నాయని తద్వారా నా కుమారునికి మా బంధువులకి పై తెలిపిన సర్వే నెంబర్లు సబ్ రిజిస్టర్ ఆఫీస్ నందు డాక్యుమెంట్ నెంబర్ 49 8 /2019 రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత నా కుమారులు 2022 అనువారికి డాక్యుమెంట్ నెంబర్ 519/2022 చిట్వేల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నందు రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది 2024 పృధ్వీరాజ్ మా మీద దౌర్జన్యం చేసి మా భూమిని ఆక్రమించుకుందామని ప్రయత్నించిన సాయి సాగాడు గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు డబ్ల్యూ ఈ నెంబర్ 14 52 /2025 అయ్యే నెంబర్ 01/2025 పిటిషన్ చేయగా కోర్టు వారికి పట్టాదారు పాసు బుక్కులు మంజూరు చేయాలని ఆర్డర్ తెచ్చి ఇచ్చి ఉన్నారు పృథ్వీరాజ్ అనే వ్యక్తి వారికి మా భూమి మీద ఎలాంటి హక్కులు లేవు ఒక తప్పుడు రిజిస్ట్రేషన్ అడ్డుపెట్టుకొని మా భూములు కబ్జా చేయాలని చూస్తున్నారని బాధ్యత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు మా గురించి గాని మా భూములు గురించి గానీ తప్పుడు ప్రచారాలు చేస్తే మేము పరువు నష్టం వేసి భంగం కలిగేలా చేస్తామన్నారు మా భూములు పైన మాపైన ఇకపై ఎవరి తప్పుడు ప్రచారాలు చేసిన ఐదు కోట్లు జరిమానా వేస్తామని రైతులు అన్నారు

# నీళ్ల సమస్యపై అధికారులు దృష్టి పెట్టాలి... ఎంపీపీ





అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ మార్చ్ 10 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని వీరబల్లి మండలంలో వివిధ గ్రామాలలో నీటి సమస్య ఏర్పడే ప్రమాదం ఉంది నీటి సమస్యపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాలని మండల ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల సర్వసభ్య సమావేశంలో ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి కాలం మొదలైందని దీంతో గ్రామాలలో నీటి ఎద్దడి ఏర్పడుతుందని ఈ సమస్య రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ జేఈ తో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న మంచినీటి పథకాలు బోర్లను వాటి స్థితిగతులను పరిశీలించాలన్నారు ఎక్కడైతే బోర్లలో నీటి శాతం తగ్గుతుందో అక్కడ ప్రత్యామ్నాయంగా తాగునీటి సమస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వీరభద్ర మండలానికి వస్తున్న రోలమడుగు సక్రమంగా రావడం లేదని కొందరు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రోల మడుగు నేటికీ సంబంధించిన అధికారి ఆబ్సెంట్ కా పివడంతో, ఆ సమస్య రాకుండా చూసుకోవాలని అధికారం కోరారు. అదేవిధంగా ఉపాధి హామీ పనుల గురించి ఆరాదేశారు. ప్రజలకున్న రైతులకున్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ శాఖ సంబంధించిన అధికారులు కోరారు. ఈ విధంగా మండలంలోని ప్రజలకు ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించుటకు ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో పనిచేస్తున్న కార్యదర్శులు అప్రమత్తంగా ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకొని సంబంధించిన పై స్థాయి అధికారులకు తెలియపరచాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్ డిటి లక్ష్మీనారాయణ స్వామి, ఆయా మండల శాఖ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


Andhra Pradesh State Skill Development Corporation
Department of Skill Development& Training
Government of Andhra Pradesh
JOBMELA - DATED: 13-03-2025(Thursday)
National Career Service
Skill AP APSSDC

| S.No | Company Name | Job Role | Qualification | Work Location | Salary | Vacancies | Gender | Age Group |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | KIA INDIA | NAPS Trainee | Any Diploma/Any B. Tech | Penugonda, Kia Plant | 17000PM+2000 attendance Bonus | 100 | Male | 18-25 Yrs |
| 2 | FOXCONN | Assembly Operator | SSC/INTER/ITI/ANY DIPLOMA/ANY DEGREE | Near Shamshabad Air Port, Tukkuguda | 15000 PM | 100 | Female | 18-30 YRS |
| 3 | Renewsys India Pvt Ltd | Operators | SSC/INTER/ITI/ANY DIPLOMA/ANY B.TECH/ | Near Shamshabad Air Port, Tukkuguda | 16000 TO 22000 PM | 50 | MALE | 18-30 YRS |
| 4 | Airtel Payment Bank | Business Development Executive | Inter/Any Degree | Macharla, All Over Palnadu, Guntur district | 17500 PM+Incentives up to 7500 | 20 | Male/Female | 19 to 35 Yrs |
| 5 | Innov source Services Pvt Ltd(Bank Of Baroda, SBI Cards, SBI Payments & Muthoot Fincorp) | BREs( Inside Bank) & RE, Team Leader, Lead Executives, RMs and Trainers, BDM and BRM. | Inter/Any Degre | Macharla, All Over Palnadu, Amaravati, Guntur & Vijayawada. | 15000 to 35000 PM | 50 | Male/ Female | 18 to 35 Yrs |

Venue:- SKBR Govt. Degree College, Sagar Road, Macherla,Macherla Constituency Palnadu District(D)- 522426
For More Details Contact- R. Kiran Naik (7842747682), Nanika Naik (9010585360)
Website Link: https://naipunyam.ap.gov.in/

## మాచర్ల నిరుద్యోగ యువతకు చక్కని అవకాశం

జనసముద్రంన్యూస్, మార్చి 10, మాచర్ల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాచర్ల నియోజకవర్గంలో గల నిరుద్యోగ యువతకు చక్కని అవకాశాన్ని కల్పించింది. అది ఈ విధంగా వివరించటం జరిగింది..




## నిరసన కార్యక్రమంలో పాల్గొన్న రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు

గోకవరం. జనసముద్రం న్యూస్ మార్చి10:

రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి ఉత్సవంలో హిందూవులపై జరిగిన దాడులు, అక్రమ కేసులను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కాకినాడలో సోమవారం నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు, గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, బత్తుల నానాజీ, పసల గణేష్, కోటేశ్వరరావు, సురేష్, దళిత యువత పాల్గొన్నారు. హిందువులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తు వేయాలని, రాయచోటి ఎస్ఐను సస్పెండ్ చేయాలని, దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సిబ్బంది వెంకన్న, హేమంత్, శివ, మణికంఠ, అభి తదితరులు పాల్గొన్నారు...







## వడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణ కు ఆహ్వానించిన మాచర్ల వడ్డెర కులస్తులు

జనసముద్రంన్యూస్, మార్చి 10, మాచర్ల.

16-3-2025 ఆదివారం జరగబోయే వడ్డే ఓబన్న విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం కు చిన్న గార్లపాడు ,చింతపల్లి గ్రామం లో గలవడ్డెర కులస్తులనిమాచర్ల పట్టణ టీడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు ,.ఉప్పుతొళ్ళ దుర్గారావు, బత్తుల కుమార్ ,దేరంగుల శ్రీను ,మహంకాళి శ్రీను,బత్తుల శ్రీను (మాస్) ఆహ్వానించటం జరిగింది.



## భక్తి భావంతోనే సాత్విక చింతన - ఎమ్మెల్యే జూలకంటి

దుర్గి మార్చి 10 జనసముద్రం న్యూస్ భక్తి భావంతోనే సాత్విక చింతన అలవడుతుందని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి వార్షిక తిరునాళ్ల మహోత్సవాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న అయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాసన సభ్యుడి హోదాలో తొలిసారి ఈ తిరునాళ్ల మహోత్సవానికి విచ్చేసిన బ్రహ్మారెడ్డికి గ్రామ పార్టీ నాయకులు బ్రహ్మారథం పట్టారు. అనంతరం ఈ ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన భారీ విద్యుత్ ప్రభలను ఆయన సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దుర్గి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు లింగా రమేష్ , ఏచూరి సాయి శివ శంకర్, జానకిరామయ్య , జనసేన నాయకులు పులిహోరి, తోటకూర శీను నాయకులు పాల్గొన్నరు.

# మారుమూల ప్రాంతాలకు కూడా ఆదర్శ విద్యా సేవలు

### ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ బోర్డ్ డైరెక్టర్ కొత్త కొండబాబు







గోకవరం. జన సముద్రం న్యూస్ మార్చ్ 10.

మారుతున్న కాలానికి అనుగుణంగా ఎప్పటికప్పుడు ఫార్మసిస్టులు తన వృత్తిలో రాణించాలనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటివంటి కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లి ఆదర్శలో లైఫ్ స్టైల్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ఎంతో దిగ్విజంగా కొనసాగుతూ ఉన్నది. ఫిబ్రవరి 4న టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు చేతుల మీదుగా స్కేల్ డెవలప్మెంట్ కోర్సులను ప్రారంభించిన సంగతి అందరికీ విధితమే. మొదటి, రెండు బ్యాచ్ లు ఆదర్శ లో ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. మొదటి బ్యాచ్ 92 శాతం, రెండో బ్యాచ్ 100% ఈ ట్రైనింగ్ లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందిని ప్రిన్సిపాల్ డాక్టర్ త్రినాధరావు తెలియచేశారు తెలియజేశారు. ఉత్తీర్ణత సాధించిన వారికి ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ బోర్డ్ డైరెక్టర్ కొత్త కొండబాబు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆదర్శ విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థులు ఉన్నత ఆశయాలను సాధించడం జరిగిందని, ఏజెన్సీ ముఖ ద్వారమైన కొత్తపల్లిలో మారుమూల పల్లెలకు విద్యా కేంద్రంగా కొత్తపల్లి నెలవైందని అన్నారు.. ఆదర్శ విద్యాసంస్థల చైర్మన్ కనకరాజు కృషితో సామాన్యులకు కూడా విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. చైర్మన్ కనకరాజు మాట్లాడుతూ రిటైల్ ఫార్మసిస్టులు ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ తమ సర్టిఫికెట్లను రెవెన్యూవల్ చేసుకోవాలని, ఎప్పటికప్పుడు ట్రైనింగ్ తో ఆధునిక ప్రపంచంతో పోటీ పడాలని పిలుపునిచ్చారు. సెక్రటరీ నాగమణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటువంటి ట్రైనింగ్ ఇస్తున్న అతి తక్కువ కాలేజీల్లో ఆదర్శ కాలేజ్ అని, వైజరంగంలో ఫార్మసిస్ట్ గా ఆవశ్యకత ఎంతో ప్రధానమైన భూమికని ఇటువంటి కార్యక్రమాల్లో ఫార్మసిస్టులు యొక్క నైపుణ్యత ను ఇంకా పెంచుకొని ఫార్మసిస్ట్ రంగానికి వన్నె తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ పి ఓ సి సుజిని, ట్రైనర్ ప్రేమ్ కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాస్ పాల్గొన్నారు

# పుట్టపర్తి ఎయిర్ పోర్టు వద్ద రాష్ట్ర ఐటి విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కు స్వాగతం పలకడానికి పోటెత్తిన జనం.

**అపూర్వ స్వాగతం పలికిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎంపీ పార్థసారథి తో పాటు పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు,కూటమి కార్యకర్తలు**

**ఎయిర్ పోర్ట్ వద్ద మంత్రి లోకేష్ కు రాకతో వెల్లువెత్తిన జనం**

**మంత్రి నారా లోకేష్ రాకతో జనసంద్రమైన పుట్టపర్తి రోడ్లు**



పుట్టపర్తి,జన సముద్రం న్యూస్, మార్చి 10:-సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎయిర్ పోర్టు వద్ద నారా లోకేష్ బాబు కి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు,కూటమి పార్టీల నాయకులు భారీగా కార్యకర్తలు అభిమానులు తరలివచ్చి ఘన స్వాగతం పలికారు.కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కళ్యాణోత్సవ మహోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించేందుకు సత్యసాయి జిల్లా పుట్టపర్తి కి సోమవారం సాయంత్రం 5.30 గంటలకు విచ్చేసిన ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పుట్టపర్తి విమానాశ్రయం వద్ద కూటమి పార్టీల నాయకులు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎంపీ పార్థసారథి,టీడీపీ యువ నేత పరిటాల శ్రీరామ్, ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్,హిందూపురం జిల్లా అధ్యక్షులు అంజనేయులు,అనంతపురం టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్,రాష్ట్ర మీడియా టీడీపీ ఇన్ ఛార్జ్ బీవీ వెంకట్రాముడు,జిల్లా కలెక్టర్ చేతన్,ఎస్పీ రత్నా,ఆర్ డి ఓ సువర్ణ లు పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు.నియోజకవర్గం నుంచి తరలివచ్చిన కూటమి పార్టీల నాయకులను,కార్యకర్తలును ఎయిర్ పోర్ట్ లాంఛ్ లో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.వారి నుంచి అర్జీలు స్వీకరించి ప్రత్యేకంగా ఫోటోలకు దిగారు.ఎయిర్ పోర్ట్ వద్ద మంత్రి లోకేష్ బాబు కు స్వాగతం పలకడానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ జనం విచ్చేశారు.ఎయిర్పోర్టు రోడ్లన్నీ కార్యకర్తలతో జనసంద్రంగా మారింది.పుట్టపర్తి ఎయిర్పోర్ట్ రహదారి,పుట్టపర్తి పురవీధుల్లో టీడీపీ యువ నాయకులు రామ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ బాబుకు ఘన స్వాగతం లభించింది.పుట్టపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు బోయ రామాంజనేయులు, రత్నప్ప చౌదరి, గంగన్న,శాలెక్క గారి శ్రీనివాసులు,గంగాధర్ నాయుడు, కన్వీనర్లు శ్రీనివాసులు,రామకృష్ణ,గోపాల్ రెడ్డి,శెట్టివారి జయ చంద్ర , మల్లి రెడ్డి,మెలె శంకర్, సలాం ఖాన్ గంగాధర్,ప్రవీణ్,చంద్రశేఖర్ , సామ ఆదినారాయణ ,జయ ప్రకాష్,సురేష్ చౌదరి,శుభచంద్ర,శ్రీధర్,అంబులెన్స్ రమేష్ , తుమ్మల మహబూబ్ బాషా,లక్ష్మీనారాయణ రెడ్డి, యువ కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి స్వాగతం పలికారు.పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ నుంచి పుట్టపర్తి పట్టణం గణేష్ సర్కిల్,చిత్రావతి రోడ్డు , కర్ణాటక నాగే పల్లి క్రాస్, బుక్కపట్నం క్రాస్,బుచ్చయ్య గారి పల్లి,చెంద్రాయినిపల్లి , గరుగు తండా ముదిగుబ్బ , మలక వేముల మీదుగా పట్నం,కాల సముద్రం, కుటాగుల,కదిరి కి చేరుకున్నారు.

# లింగాపురం ఎస్సీ మాదిగల ఇళ్ళ ముందు మురుగునీరు సమస్య తీరేది ఎన్నడు: ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ మాదిగ రూబెన్.

**దుర్వాసన కొడుతున్న పట్టించుకోకపోవడం.**

**మురుగునీటికి ఉద్దేశపూర్వకంగా పల్లానికి రాకుండా అడ్డుకట్ట వేయటమే కారణం.**






జన సముద్రం న్యూస్ మాచర్ల రూరల్ మార్చి 10. మాచర్ల నియోజకవర్గం,మాచర్ల మండలం, లింగాపురం గ్రామంలో బీసీ కుటుంబాల వారు, మరియు ఎస్సీ మాదిగ కులానికి చెందిన 10 కుటుంబాల వారు జీవిస్తున్నారు. ఈ గ్రామంలో మురుగకాలవలు గ్రామం మొత్తం వాడిన నీరు మాదిగ పల్లె పల్లములో ఉండటంతో, ఆ నీరంతా కూడా మాదిగ పల్లెలలోనే కాలువల లోకి, చివరకు అక్కడనుండి ఒక తూము ద్వారా పొలాలలోకి ప్రవహిస్తూ ఇంకిపోతాయి. గత కొన్ని రోజులుగా మురుగునీరును పల్లెకు ప్రక్కనగల పొలమునకు చెందిన తిమ్మరసు మన్నయ్య అనే వ్యక్తి మురుగునీటిని రాకుండా అడ్డుకట్ట వేశాడు. తద్వారా నీరు నిల్వ ఉండి దుర్వాసన కొట్టుచు ఉండటానికి ఇబ్బందికరంగా మారి, రోడ్లు పైకి నీరు చేరి ఊళ్లోకి వెళ్లే వాహనాల వల్ల, మురుగునీరు చింది మీద పడుతున్నాయి. గ్రామ సర్పంచ్ మురుగునీరు వెళ్లడానికి ఎస్సీ కాలనీ వరకు కాలువ చేయించారు. అంతట గ్రామంలోని పెద్దలు కాలనీలోనే నీరు నిల్వ ఉండనివ్వమని, గతంలో జరిగిన ఎస్సీలకు, బీసీలకు గొడవను దృష్టిలో పెట్టుకొని, రోడ్డు మీద ఉన్న మురుగునీరుపై నుండి ఊరిలోని వారి వాహనాలు వేగంగా పోనిస్తూ మురుగు నీరును చిమ్మించుకుంటూ పోతున్నారు. కాలవలు శుభ్రం చేయమని గాని, వాహనాలు చిన్నగా పోనివ్వండని గాని అడిగితే పట్టించుకోవడం లేదు. పంచాయతీ సెక్రటరీకి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి ఫలితము లేదు. కావున ఈ విషయంపై దయవుంచి ఈ సమస్యపై పరిష్కరించవలసిందిగా కోరుచున్నామని, ఎస్సీ మాదిగ కుటుంబాల తరపున మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ మాచర్ల మండల ఇన్చార్జ్ మాచర్ల రూబెన్, దానియెలు, మరియబాబు, మాచర్ల హరీష్, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు.

# సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు.



జనసముద్రం న్యూస్ మాచర్ల, మార్చి 10.

సోమవారం రోజు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆధ్వర్యంలో, మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ సుజాత భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిస్టర్ సుజాత మాట్లాడుతూ సృష్టికి మూలమైన ప్రతి స్త్రీకి ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సిస్టర్ సుజాత మాట్లాడుతూ, మహిళా సాధికారిక సాధించాలంటే ప్రతి ఒక్క స్త్రీ విద్యను అభ్యసించాలని, అలుపెరగకుండా పోరాడి నవభారత నిర్మాణానికి నాంది పలకాలని ఆకాంక్షించినారు. నేడు ఎన్నో రంగాలలో స్త్రీలు అగ్రగామిగా నిలుస్తున్నారు, ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని అన్నారు. ఒక స్త్రీ ఒక చెల్లిగా, ఒక అక్కగా, తల్లిగా అందరికీ ప్రేమను పంచుతూ, ఆ కుటుంబాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను మోస్తుందని సిస్టర్ సుజాత గుర్తు చేశారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లోని టీచర్స్ ని, ఆయాలను శాలువాలతో సత్కరించినారు. ఈ యొక్క కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ ఉపాధ్యాయులు సంతోష్, కుమార్,శౌరిరాజు ,నాగేశ్వరరావు ,కొండలు ,రత్నప్రకాష్ ,వినేష్ ,వెంకట్, చైతన్య, వరప్రసాద్ , శ్రీనివాస్,ప్రతాప్ మరియు స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిశ్చితార్థ కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ పార్టీ ప్రముఖులు

యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి.10)

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-హైదరాబాద్ పట్టణంలోని దేశ్ముఖ్ సెరిన్ వ్యాలీ రిసార్ట్ లో భూదాన్ పోచంపల్లి మాజీ ఎంపీపీ మాదుగుల ప్రభాకర్ రెడ్డి కుమార్తె మైత్రి - దినేష్ ల నిశ్చితార్థం కార్యక్రమానికి హాజరై,కాబోయే వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్,పైళ్ల శేఖర్ రెడ్డి,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్ట్ మల్లేష్ సహోదరి కుటుంబాన్ని ఆదుకుంటా

### టిజెయు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి షానూర్ బాబా

### జర్నలిస్టు గుర్రం మల్లేష్ సోదరి కుటుంబ సభ్యుల పరామర్శ

### ఇటీవల గుండెపోటుతో మరణించిన రమాదేవి

### పుట్టెడు శోకంతో తమ గోడు వలపోత

సూర్యాపేట జిల్లా (మార్చి.10)

జనసముద్రం న్యూస్ తుంగతుర్తి మండలం గానుగు బండ వాస్తవ్యురాలు సీనియర్ జర్నలిస్టు గుర్రం మల్లేష్ సహోదరి యలగందుల రమాదేవి ఇటీవల గుండె పోటుతో మృతి చెందారు.సోమవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మహమ్మద్ షానూర్ బాబా బాధిత కుటుంబాన్ని సందర్శించి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సభ్యులను పరామర్శించి ఓదార్చి దిశా నిర్దేశం చేసి మనో ధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా షానూర్ మాట్లాడుతూ రమాదేవి కుటుంబానికి అండగా ఉంటానని వారి పిల్లల భవిష్యత్తు ఉన్నత చదువుల కొరకు ఎల్లవేళల సహకారం అందిస్తాననీ,హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిజెయు సూర్యపేట జిల్లా నాయకులు నజీర్ ఖాన్,జిల్లా కార్యవర్గ సభ్యులు సురారపు నరేష్,జర్నలిస్టు గుర్రం సురేష్,నవీన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ విజయనగరం జిల్లా నూతన అధ్యక్షురాలిగా.. "పెంటపాటి రుక్మిణి".. నియామకం




అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 10 జన సముద్రం న్యూస్ దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ విజయనగరం జిల్లా అధ్యక్షురాలిగా ప్రముఖ న్యాయవాది పెంటపాటి రుక్మిణిని నియమించినట్లు జాతీయ చైర్మన్ బి వెంకటేశ్వర్ రాజు తెలియచేసారు,సీనియర్ న్యాయవాది అయిన రుక్మిణి గారు ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు బాధిత మహిళలకు సంబంధించిన కేసులలో ఒక న్యాయవాదిగా వారికి సలహా సహకారాలు అందించడం జరిగిందని వెంకటేశ్వరరాజు అన్నారు,ఇకపై విజయనగరం జిల్లాలో ఎలాంటి మహిళా సమస్యలు ఉన్న వెంటనే స్పందించి వారికి తగు న్యాయం చేయాలని సూచించారు, నూతన అద్యక్షురాలు రుక్మిణి మాట్లాడుతు.. తనపై పూర్తి నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు చైర్మన్ గారికి మరియు జాతీయ ఉపాధ్యక్షురాలు కళ్యాణి గారికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు ,జిల్లాలో బాదిత మహిళలకి అందదండగా వుంటూ వారి సమస్యలపై నిరంతర పోరాడుతానాని అన్నారు జిల్లాలో అన్నీ నియోజక వర్గాల్లో మరియూ అన్నీ మండలాల్లో కమిటీలు నియమిస్తున్నట్లు ఆమె చెప్పారు





## అంగన్వాడీలు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం

చిట్వేలి జన సముద్రం మార్చి 10 న్యూస్అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు చిట్వేలి మండలంలోని అంగన్వాడీలు భారీ స్థాయిలో తాసిల్దార్ కార్యాలయానికి తమ నిరసన కార్యక్రమాన్ని తెలియజేయడం జరిగింది అలాగే తాసిల్దార్ కు తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ వినతి పత్రం సమర్పించారు చాలీచాలని జీతాలతో తమ పని చేస్తున్నామని ప్రస్తుతం నిత్యావసర సరుకులు ధరలు విపరీతంగా పెరిగిపోయాయని జీవన ప్రమాణం కష్టంగా ఉందని ప్రభుత్వం తమ మీద దయవుంచి కనీస వేతనం 26 వేల రూపాయలు చేయాలని అలాగే తమ్ముడు గ్రాట్యూటీ ఇవ్వాలని తమ కుటుంబంలో ఎవరైనా చనిపోతే ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రీ స్కూల్ లను బలోపేతం చేయాలని అంగన్వాడీ పిల్లలకు తల్లి వందనం పథకం వర్తింపజేయాలని ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఖచ్చితంగా అంగన్వాడి స్కూల్లో ఉండే విధంగా జీవ తేవాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సుజాత రమణకుమారి నాగరత్న సుధారాణి అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కార నివేదిక (గ్రీవెన్స్)కుఅధికారులు గైర్హాజరు



చిట్వేలి జనసముద్రం మార్చి 10 న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జిల్లా కలెక్టర్ ఆర్డిఓ తాసిల్దార్ కార్యాలయాలలో ప్రజా సమస్యల పరిష్కార నివేదిక కార్యక్రమం ప్రతి సోమవారం జరుగుతుంది మారుమూల ప్రాంతాల నుంచి ప్రజలు తమ అర్జీలు సమర్పించుకోవడానికి అటు జిల్లా కార్యాలయానికి ఇటు మండల కార్యాలయాలకు వస్తుంటారు చిట్వేలి తాసిల్దార్ కార్యాలయంలో నేడు అనగా సోమవారం జరిగిన ప్రజావాణి ప్రజా సమస్యల పరిష్కారాన్ని నివేదికకార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తాసిల్దార్ తప్ప మిగతా వారు గైర్ హాజరు కావడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది తమ సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చినప్పుడు సంబంధిత అధికారులు హాజరు కాకపోవడం వచ్చిన అర్జీదారులు మా గోడు వినే వారు ఎవరు అని చర్చించుకుంటూ నారు ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా పాటించాలి ప్రజా సమస్యల పరిష్కార నివేదికకు ప్రతి సోమవారం అధికారులు హాజరు కావాలి కానీ ఇక్కడ విచిత్రమైన పరిస్థితి ఉంది మండల మెజిస్ట్రేట్ తక్షణమే జోక్యం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కార నివేదిక కార్యక్రమాన్ని సక్రమంగా జరిపి అధికారులు హాజరై అయ్యేటట్టు చూడాలని ప్రజలు విన్నవించుకుంటున్నారు

# సమస్యలు తీర్చాలంటూ అంగన్వాడి వర్కర్లు తాసిల్దారుకు వినతి పత్రం.

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ మార్చ్ 10 జన సముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం వీరబల్లి మండలం లోతమ సమస్యలు తీర్చాలంటూ మండలంలోని అంగన్వాడి వర్కర్లు సోమవారం గ్రీవెన్స్ లో స్థానిక తాసిల్దార్ వెంకటేష్ వినత పతనాన్ని అందజేశారు. ముందుగా వారు అంగనవాడి వరకల్లు అందరూ కలిసి తాసిల్దార్ కార్యాలయం ఎదుట కొద్దిసేపు ధర్నా నిర్వహించారు, తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఏఐ టియుసి మండల అధ్యక్షురాలు బేబీ రాణి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనీస వేతనం ఇవ్వాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్ విషయంలో రాజకీయ జోక్యం అరికట్టాలన్నారు. అందరికి ఇస్తున్న ప్రభుత్వం సంక్షేమ పథకాలు అంగన్వాడి వర్కర్లకు వర్తించాలన్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి వారి కుటుంబంలో ఎవరికో ఒకరికి తిరిగి ఉద్యోగం ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న పాఠశాలల అద్దె బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. మెనూ చార్జీలు పెంచాలని చెప్పారు. ఏతనముతో కూడిన మెడికల్ లీవులు కనీసం మూడు నెలలు ఇవ్వాలన్నారు. ఈ విధంగా తమ సమస్యలను వినతిపత్రం ద్వారా తెలియపరిచారు, అనంతరం ఈ వినతి పత్రాన్ని తాసిల్దార్ కి ఫిర్యాదు చేశారు..



# అక్రమ లేఔట్ లను ఎల్.ఆర్.ఎస్ లేకుండా రిజిస్ట్రేషన్ చేయవద్దు.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### సబ్ రిజిస్టర్ ల వద్ద ఎల్ఆర్ఎస్ కింద నూతన లేఔట్ దరఖాస్తు చేసుకోవాలి

జనసముద్రం న్యూస్ : మార్చి10 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

ఎల్.ఆర్.ఎస్ కాకుండా అక్రమ లేఅవుట్ లలోని ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఎల్ఆర్ఎస్ పై అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, లే ఔట్ క్రమబద్ధీకరణ 2020 పథకం కోసం దరఖాస్తు చేసుకున్నవారు పూర్తి ఫీజు తో పాటు ఓపెన్ స్పెస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా 10% ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లు ఎల్ఆర్ఎస్ కోసం నూతన దరఖాస్తు సమర్పించవచ్చని అన్నారు. క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.క్రమబద్ధీకరణ చేయని అక్రమ లే ఔట్ లలోని ప్లాట్ లను ఎట్టి పరిస్థితులలో రిజిస్ట్రేషన్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నిషేధిత జాబితాలో లేని, బఫర్, ఎఫ్.టి.ఎల్, చెరువులు కుంటలు తదితర ప్రాంతాలలో లేని ప్లాట్ల కు ఆటోమేటిక్ గా ఎల్ఆర్ఎస్ కు అనుమతి లభిస్తుందని చెప్పారు. చెరువులు నీటి వనరులు తదితర ప్రాంతాలకు 200 మీటర్ల దూరంలో ఉన్న స్థలాలకు మాత్రం రెవెన్యూ నీటిపారుదల శాఖ అనుమతులు తప్పనిసరిగా చేయాలని అన్నారు.ఎల్ఆర్ఎస్ అర్హత లేని స్థలాలపై చెల్లించిన ఫీజులు 90% రిఫండ్ అవుతుందని, 10 శాతం ప్రాసెసింగ్ కోసం తీసుకుంటామని అన్నారు . స్థలాల క్రమబద్ధీకరణ పారదర్శకంగా చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించిన వారికి అర్హత ఉంటే స్థల క్రమబద్ధీకరణ చేసి సంబంధిత ప్రొసీడింగ్స్ జారీ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, సురేష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే

### -ఎన్ ఎఫ్ సి నగర్ మాజీ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.10)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-సావిత్రి బాయి వర్ధంతి సందర్భంగా,ఆ మహా తల్లి మొదటి గురువు అనే వాస్తవాన్ని అందరికీ తెలియజేద్దాం.స్త్రీలు ఇంటి దగ్గర అంట్లు తోమాలే తప్ప - బడిలో పుస్తకం పట్టుకో కూడదనే క్రూర శాసనాలు బలీయంగా అమలు జరుగుతున్న, నాటి కాలంలో తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో,ఆడ పిల్లల చదువు కోసం,ఆనాడు సనాతన సంప్రదాయ వాదులతో,హెూరా హెూరీగా పోరాడి,తన లక్ష్యాన్ని సాకారం చేసుకున్న మహెూన్నత స్త్రీ మూర్తి,చదువుల తల్లి సావిత్రి బాయి.ఆ మహా తల్లి తన జీవిత కాలంలో సనాతన వాదులను ఎదిరించి,తాను స్వయంగా 17 విద్యా సంస్థలను నెలకొల్పి,ఆడపిల్లలకు చదువులను సాధారణం చేసింది - ఆమె తన జీవిత పర్యంతం ఆడపిల్లల చదువు కోసం,ఇతర సామాజిక సేవల కోసం విశేషంగా కృషి చేసిన ఆదర్శ మూర్తి సావిత్రి బాయి.ఈనాడు మహిళలు అనేక రంగాల్లో గొప్పగా రాణిస్తున్నారంటే దానికి కారణం -ఆనాడు ఆ మహా తల్లి చేసిన త్యాగ ఫలితమే తప్ప మరొకటి కాదనేది తిరుగులేని సత్యం.సావిత్రి బాయి మన కోసం,మన ఆడ పిల్లల కోసం చేసిన త్యాగాలకు కృతజ్ఞతగా,ఈరోజు ఆ మహా తల్లిని స్ఫూర్తి దాయకంగా స్మరించు కుందాం.



## మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.10) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పట్టణంలో ప్రధానమైన సమస్యలు వీటిపై మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేసిన ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాల్ యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముల్లి జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా ముల్లి జంగయ్య యాదవ్,మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మిషన్ భగీరద నీటి సరఫరా చాలా తక్కువ వస్తున్నాయని,అందువలన పట్టణ ప్రజలకు నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని కావున నీటి సరఫరా మరింత పెరుగుటకు మున్సిపల్ పట్టణంలో ఉన్న అన్ని మంచి నీటి బోర్ లు మరమ్మతులు చేపించి,బోర్ లేని ప్రదేశంలో కొత్త బోర్ వేయించి నీటి సమస్యలు అరికట్టాలి.కొన్ని వార్డుల్లో శానిటేషన్ పనులు సరిగ్గా లేక ఎక్కడి చెత్త అక్కడే పొడవేయడం ద్వారా దూర్వసన వస్తుంది కావున అట్టి ప్రదేశాల్లో చెత్త శుభ్రం చేయించాలని కోరారు.మున్సిపల్ పట్టణ పరిధిలో కొద్ది రోజులుగా దోమల బెడద చాలా ఎక్కువగా ఉన్నందున అన్ని వార్డుల లో సాయంత్రం వేల ఫోగ్గింగ్ చేపించలని కమిషనర్ ని కోరడం జరగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ , ఉపాధ్యక్షుడు నాగరాజు,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,మాజీ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ముదిరాజ్,మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్,మాజీ ఆలయ చైర్మన్ చిత్తరి యాదవ్,మాజీ బ్యాంకు డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,యువజన అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,సీనియర్ నాయకులు సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం బిజెపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో స్టార్ మహిళ 2025

జనసముద్రం న్యూస్ : మార్చి 10 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )



పెద్దపల్లి జిల్లాలోని రామగుండం కార్పోరేషన్ లోని మార్కండేయకాలని దుర్గానగర్ బృందావన్ గార్డెన్స్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్టార్ మహిళ 2025 ప్రోగ్రాం జరిగినది. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ నిరంతరం కుటుంబం కోసం శ్రమించే మహిళలకు కాసేపు ఆటవిడుపు కోసం రామగుండం ప్రాంతంలో, గ్రాండ్ ఈవెంట్ నిర్వహించానని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది. ఆనంతరం దార మధులత కు రామగుండం బిజెపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి చేతుల మీదుగా కన్సల్టేషన్ బహుమతి అందజేశారు.



## సావిత్రిబాయి పూలే ఘనంగా వర్ధంతి వేడుకలు

జనసముద్రం వెంకటాపురం, మార్చి 10: ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలోని దళిత ఉద్యమకారుల సమక్షంలో సావిత్రి బాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం రోజున నిర్వహించారు. మొదట సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యాసం రమేష్ మాట్లాడుతూ ( 1831 - జనవరి 3- 1897 మార్చి 10) భారతీయ సంఘసంస్కర్త ఉపాధ్యాయుని రచయత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన జ్యోతిరావు పూలే భార్య కులమత బేధాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటిగా బాలిక పాఠశాలను ప్రారంభించి. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల అస్పృశ్యుల మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం ప్రాణాల సైతం పణంగా పెట్టి సమీష్టంగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్త్వం పురుషాదిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు కానీ.ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్య అభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిని అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాస మహేష్ కోకిల ఆనంద్ వాసం పెల్లి సత్యం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం11,మార్చి,2025

# కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్యం పాపిరెడ్డిని మరియు రామయ్యకు ఘనంగా సన్మానం



జనసముద్రం న్యూస్ మార్చి 10 హుజూర్నగర్ నియోజకవర్గం:
స్పందన నాట్య కళామండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం హుజూర్నగర్ మండల పరిధిలోని స్పందన నాట్య కళామండలి ఆధ్వర్యంలో అధ్యక్షులు శ్రీ కొట్టు లక్ష్మీనారాయణ బాబు గోకునబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ గొట్టే రామయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈరోజు టౌన్ హాల్ కళాకారులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది

ఈ కార్యక్రమంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం గారి పాటల కార్యక్రమం సందర్భంగా అనంతరం నాట్య కళామండలి వారు కళాకారులకు మరియు కళా అభిమానులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్యం పాపిరెడ్డిని మరియు రామయ్యకు ఘనంగా సన్మానం చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కళాకారులు వెంకటేశ్వర్లు కంబాల శ్రీనివాస్ కొట్టు బాబు అడ్వకేట్ మోష చిమట సైదులు తదితర కళాకారులు పాల్గొన్నారు

# ఘనంగా సోమేశ్వర స్వామి 6వ వార్షికోత్సవ వేడుకలు



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 10మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలోని వెంకట్రావు పల్లి గ్రామంలో సోమేశ్వర స్వామి ఆరో వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో సోమవారం వేద పండితులు ఆధ్వర్యంలో గణపతి పూజ, హెూమం, నవగ్రహ పూజ, నూతనంగా సుబ్రహ్మణ్యస్వామి మరియు నాగుల పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత ఇప్ప సుధాకర్ రావు సమక్షంలో లో జరిపి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఆర్ ఎస్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిక్సూచి బుక్లెట్ పంపిణీ





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో ఉన్న జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆర్ ఎస్ కే ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పదవ తరగతి విద్యార్థులకు స్టూడెంట్ మిత్ర సంస్థ వారి విద్యా దిక్సూచి కెరీర్ బుక్లెట్ ని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యం దిశగా మంచి చదువులు చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకి గ్రామానికి మరియుపాఠశాలకిగురువులకిమంచిపేరుతీసుకురావాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ మిత్ర సంస్థ ప్రతినిధి చుక్కల రాము పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు, ఆర్ ఎస్ కే తిమ్ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ అంబేద్కర్ సంఘం, ఏ బి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతికి ఘన నివాళులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ మార్చి. 10
మహబూబాబాద్ జిల్లాలో సామాజిక,మహిలోద్ధరణ కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి బైపాస్ తిరుమల గార్డెన్ లో, ఏ బి ఎస్ ఎఫ్ తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు దళితరత్న కామ సంజీవరావు ఇనుగుర్తి సుధాకర్, ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.....
ఈ దేశంలో అసమానతలు, అజ్ఞానం వీడనాడాలంటే విద్య ఒక్కటే మార్గమని అతి చిన్న వయసులో సమాజ శ్రేయస్సు కోసం పాటుపడిన మహెూన్నతమైనటువంటి వ్యక్తి సావిత్రిబాయి పూలే అని వారు అన్నారు. తన భర్త మహాత్మ జ్యోతిబాపూలే సహాయంతో మహిళలకు విద్య నేర్పి..ఆనాడే ఈ దేశంలో మహిళ అభివృద్ధికి పునాదివేసిన వారు ఆ యొక్క పుణ్య దంపతులు అని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి సామెల్ రాష్ట్ర నాయకులు తప్పట్ల వీరన్న సామాజిక కార్యకర్త మందుల రఘు ఎల్ఐసి తీగల రాజేందర్ మెడికల్ రవి వెంకన్న, తప్పేట్ల హర్షవర్ధన్, తీగల చెర్రీ తదితరులుపాల్గొన్నారు.

# తాజ్ పూర్ గ్రామం లో ఇల్యాస్ మొహమ్మద్ ఆధ్వర్యంలో 105 కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణి



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా యాదాద్రి,భువనగిరి జిల్లా భువనగిరి మండల కేంద్రం లోని తాజ్పూర్ గ్రామం లోని ముస్లిం కుటుంబాలకు యాదాద్రి జిల్లా యువ నాయకులు ఇల్యాస్ మొహమ్మద్ తన సొంత నిధులతో 105 కుటుంబాలకు,రేషన్ కిట్లను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం లో అందరు ఉపవాస దీక్షలో ఉంటారని దృష్టిలో ఉంచుకొని,నిరు పేద మైనారిటీ లను దృష్టిలో ఉంచుకొని నెల రోజులకు సరిపడే,నిత్యావసర సరుకులు పంపిణి చేయడం జరిగింది.అలాగే రేషన్ సరుకులు అందుకున్న గ్రామస్తులు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్బంగా,నిరు పేదలను గుర్తించి రేషన్ కిట్లు అందజేసిన ఇల్యాస్ మొహమ్మద్ మరియు వారి కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు ఇమ్రాన్,ప్రముఖ న్యాయవాది నేహాల్ మసీద్ సదర్ అహ్మద్, కాకునూరి మహేందర్, జుబెర్ గ్రామస్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, శ్రీ బండి రమేష్



జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చి 11
కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని , ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో హస్మత్ పెట్ లో సోమవారం విస్తృతంగా పర్యటించారు.స్థానిక నాయకులు ప్రస్తావించిన సమస్యలపై ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ముందుగా డివిజన్ పరిధిలోని సర్వేనెంబర్ 1 లో ఉన్న 108 ఎకరాల ప్రభుత్వ స్థలానికి గాను ప్రస్తుతం కేవలం రెండు ఎకరాలు మాత్రమే ఉందని స్థానికులు పేర్కొన్నారు. దీనిపై వెంటనే ఎమ్మార్వో ఆర్డీవోలతో రమేష్ మాట్లాడారు.కబ్జాకు గురైన స్థలం ఎవరి చేతిలోకి పోయిందో సర్వే చేసి తేల్చాల్సిందిగా సూచించారు.మిగిలిన స్థలంలో స్థానిక ప్రజల అవసరాల మేరకు కమ్యూనిహాలు ఇతర అవసరాల కోసం కేటాయించాలని సూచించారు. వడ్డెర వడ్డెర బస్తి స్మశాన వాటికలో కనీస అవసరాలు అయిన బోరు, స్నానాలగది ఏర్పాటు చేయాలని సంబంధిత ఈఈకి సూచించారు. అనంతర అంజయ్య నగర్ లో ఖాళీగా ఉన్న 2వేల గజాల స్థలం నో కబ్జా కాకుండా కాంపౌండ్ వాల్ కట్టడం జరుగుతుంది. ఆంజనేయ నగర్ లో సర్వేనెంబర్ 57 లో ఉన్న స్థలంలో యాదవ సోదరులకు మల్లన్న దేవాలయం నిర్మించాలని స్థానికులు కోరడం జరిగింది .ఆయా సమస్యల పరిష్కారం కోసం రమేష్, సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, మల్లికార్జున యాదవ్, రాజేందర్, అస్లాం, లక్ష్మయ్య, అంజద్, విజయలక్ష్మి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ముస్త్యాలపల్లి,మోటకొండూరు మధ్యన బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి

**- గ్రామాలలో పేరుకుపోయిన మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలి**

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్**





యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 10)
జనసముద్రం న్యూస్
భువనగిరి మండలం ముస్త్యాలపల్లి,మోటకొండూర్ గ్రామాల మధ్యన బీటీ రోడ్డు వెంటనే ఏర్పాటు చేయాలని,గ్రామాలలో పేరకపోయిన మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని ముస్త్యాలపల్లి గ్రామంలో సిపిఎం పోరుబాటలో భాగంగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది.
ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పేదలు నివసిస్తున్న ఇండ్ల పై నుండి విద్యుత్ తీగలు వెళ్లడం వల్ల పలుమార్లు ప్రజలు ప్రమాదాల గురై ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ఆ విద్యుత్తు తీగలను ఇండ్లపై నుండి తొలగించాలని కోరారు.
ఏడు,ఎనిమిదిగ్రామాలకుకీలకంగాఉపయోగపడుతున్న మోటకొండూరు రోడ్డు కంకర వేసి 15 సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడు లేక అనేక మంది ప్రయాణికులు ఆ బాట వెంబడి వెళుతుంటే ప్రమాదల గురవుతున్నారని అన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న బ్రిడ్జి ధ్వంసం కావడం వల్ల అక్కడ అనేకమంది ఏర్పడ్డ గుంతలో పడి కాలు,చేతులు విరగొట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణం స్పందించి బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలని,నూతన బ్రిడ్జిని నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా గ్రామంలో ఇండ్ల, ఇండ్లు స్థలాలు స్థలాలు లేనివారు ఉన్నారని వారందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలని సూచించారు. రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం దరఖాస్తులు పెట్టుకుని ఎదురు చూస్తున్నారని రాత కలిగిన వారందరికీ వెంటనే పెన్షన్లు,రేషన్ కార్డులు ఇవ్వాలని కోరారు. ఇంకా గ్రామంలో మంచినీళ్ళు,మురికి కాలువలు,రోడ్లు ఆయా వార్డుల్లో పెండింగ్ లో ఉన్నాయని వాటి ఏర్పాటు కోసం ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఈనెల 29న తహశీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,శాఖ కార్యదర్శి కళ్లెం లక్ష్మీనరసయ్య,సిపిఎం నాయకులు గ్రామవాసులు వడ్డే స్వామి,సురపంగా కుమార్,గంటపాక లక్ష్మయ్య, పసనాది నాగరాజు,పసునాది రామచంద్రం,సంగం వెంకటేష్,పల్లపు మల్లేష్,గంధమల్ల శ్రీను,పచ్చిమట్ల యాదగిరి,సంగం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా మొక్క నా భాధ్యత

**<u>నూతన గృహ ప్రవేశం రోజు మొక్కలు ఇచ్చిన...</u>**

**<u>హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.....</u>**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి. 10
మహబూబాబాద్జిల్లా కేంద్రం వేంకటేశ్వర బజార్ లో నూతన గృహ ప్రవేశం జరుపుకుంటున్నకామునిజోగేందర్. భార్గవి లకుశుభాకాంక్షలుతెలుపుతూవారికిమొక్కలు బహుమతిగా ఇచ్చారు.
ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ..... రోజు రోజుకు పెరిగి పోతున్నా వాతావరణ కాలుష్య తగ్గించేందుకు ఏదో ఒక సందర్భంగా మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని పాటించి నిత్యం మొక్కలు ఇస్తున్నానని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా ఇలాంటి సంప్రదాయాన్ని పాటించి మొక్కలు నటినట్లు అయితే మనకు సకాలంలో వర్షాలు కురుస్తాయని.స్వచ్ఛమైన గాలి.నీరు మనకు ఈ చెట్లా ద్వార వస్తాయని రాబోయే భావితరాల కోసం మన వంతు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది అని. మన పూర్వీకులు మనకు అందించిన స్వచ్ఛమైన పర్యావరణ మన కూడా వారికి ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నటరాజ్ పాల్గొన్నారు.

# భక్త భజన మండలికి 30వేలు ఆర్థిక సహాయం అందజేసిన జడల యశీల్



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 10)జనసముద్రం న్యూస్
భువనగిరి మండలం గంగసానిపల్లి గ్రామానికి చెందిన భక్త భజన మండలి వారికి కావాల్సిన భజన సామాగ్రిని అడిగిన వెంటనే 30వేలు అందజేసిన జె వై జి ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాకారులు కరువైన ఈ రోజుల్లో వీధి నాటకాలకు ప్రోత్సహిస్తూ కళాకారులకు అనంతసాహంగా అందజేయడం జరిగింది అన్నారు.ప్రభుత్వం కళాకారులను ఆదుకోవాలని కోరారు.

# మహనీయుల వర్ధంతి జయంతుల నిర్వహణ కాదు వారి ఆశయ సాధనకు కృషి చేయాలి టి పి టి ఎఫ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రంన్యూస్ మార్చి. 10
మహబూబాబాద్ జిల్లాలో సామూహిక విప్లవ కారిణి సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా మహబూబాబాద్ లోని టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఈ రోజు ఉదయం ఎనిమిది గంటలకు సావిత్రి బాయి పూలే కు ఘనమైన నివాళులు అర్పించిడం జరిగినది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్ గారు హాజరై మాట్లాడుతూ "సావిత్రి బాయి పూలే జీవితమంతా అణగారిన వర్గాలకు విద్య నందించడం, వితంతు మహిళలని అక్కున చేర్చుకుని పునర్వివాహాలు చేయడం, జీవితమంతా ఎన్ని కష్టాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో తన లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించని ఉద్యమకారిణి అని, చివరికి ఆ లక్ష్య సాధనలోనే భయంకరమైన ప్లేగు వ్యాధి తో మరణించిందని అన్నారు. నేటి తరం ఉపాధ్యాయులందరూ సావిత్రి బాయి పూలే చూపిన మార్గంలో తమ సేవలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు మహనీయుల వర్ధంతి జయంతుల నిర్వహణ వారి ఆశయసాధనకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, కార్యదర్శి రాచకొండ ఉపేందర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి లింగా రెడ్డి, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, సీరోల్ మండల ప్రధాన కార్యదర్శి సజ్జనపు విద్యాసాగర్,గంధసిరి మురళి, మోహన్, జిలకర శ్రీనివాస్, సదయ్య తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి. 10
మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం వారి ఆధ్వర్యంలో వై.యస్.కే.ఇన్ఫో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ , రంగారెడ్డి, హైదరాబాద్ నందు గల ఖాళీలను నింపుటకు అర్హత కల్గిననిరుద్యోగస్త్రీలకుమాత్రమే ఇంటర్వ్యూలు నిర్వహించుటకై తేది: 12.03.2025 న జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.
18-28 మధ్య వయసు కలిగి యుండి 10th, ఇంటర్, డిగ్రీ(పాస్/ఫెయిల్) విద్యార్హత తో ఆసక్తి గల స్త్రీలు దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.
అర్హత ఆసక్తి కల్గిన స్త్రీలు తేది: 12.03.2025 న జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం, రూమ్ నెం. 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, కురవి రోడ్ , మహబూబాబాద్ .అడ్రస్ నందు ఉదయం 10.30 గం.ల నుండి మద్యాహ్నం 2.00 గం.ల వరకు జరుగు జాబ్ మేళాకు అన్ని విద్యార్హతల సర్టిఫికెట్లు / రెజ్యూం తో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు.
మరిన్ని వివరాలకు ఫోన్ నెం : 7093514418 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చు.

# నిరుపేద కుటుంబానికి 50 కిలోల రైస్ బ్యాగ్ అందజేత



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి
భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ 15వ వార్డులో 3 రోజు ల క్రితం అకస్మాత్తుగా మరణించిన మచ్చ జహంగీర్ కుటుంబానికి ఈ రోజు వస్తువుల సాయికిరణ్ గారి ఆధ్వర్యంలో 50 కిలోల రైస్ బ్యాగ్ అందజేయడం జరిగింది .
ఈ కార్యక్రమంలో మచ్చ గణేష్ , మురుగుల సుభాష్ , మచ్చ కృష్ణ, ఈగ నాగేష్ ఆకుల హరీష్, గూడ ప్రకాష్, బోసిక చిన్న, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు..

# బీరప్ప జాతరకు హాజరైన మెదక్ ఎమ్మెల్యే



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చి 10 మెదక్ జిల్లా
చిన్న శంకరంపేట మండలంలోని బాగిర్తిపల్లి గ్రామంలో బీరప్ప జాతరకు హాజరైన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు. ఆయన మాట్లాడుతూ చిన్న శంకరంపేట ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకున్నానని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ఆవుల గోపాల్ రెడ్డి, ఆవుల సిద్ధిరాములు, మనోజ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని జపాన్ షిటోరియో కరాటే విద్యార్థుల ప్రతిభ




జనసముద్రం న్యూస్ : మార్చి 10
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)
జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని జపాన్ షిటోరియో కరాటే విద్యార్థుల ప్రతిభ ఆదివారం రోజున పెద్దపల్లి లోని ఎం బి గార్డెన్ లో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో శిక్షకులు కావేటి సమ్మయ్య ఆధ్వర్యంలో మంథని కి చెందిన జపాన్ షిటోరియో కరాటే అకాడమీ విద్యార్థులు సబ్ జూనియర్స్ కథ మరియు కుమితే విభాగంలో బంగారు వెండి కాంస్య పథకాలు సాధించారు. బంగారు పథకాలు సాధించిన విద్యార్థులు బండారి మణికంఠ, ఎం శివ, బాసాని మనీ హర్, డి అక్షిత వెండి పథకాలు సాధించిన వారు జడగాల మనస్వి, వి అద్వితి, కాంస్య పథకాలు సాధించిన వారు జడగల సహస్ర, బొగ్గుల మనోజ్ఞ, పథకాలు సాధించిన వారిని జపాన్ షిటోరియో కరాటే జాతీయ ఉపాధ్యక్షులు పాలకుర్తి పాపయ్య, రాష్ట్ర కార్యనిర్వాన అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, ఇన్స్ స్పెక్టర్స్ నాగిల్లి రాకేష్, జడగల శివాని, కావేటి శివ గణేష్, మెట్టు హాసిని లు అభినందించారు.

# సిఎం రేవంత్,ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం.

జన సముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్) సమీకృత గురుకులాలకు 11వేల కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ ల చిత్రపటాలకు పాలాభిషేకం కురవి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగింది.

ఈసందర్భంగా కురవి మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 55 సమీకృత గురుకులాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి మరియు గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారికి కృతజ్ఞతలు తెలియజేసారు.కురవి మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూలును కేటాయించిన విప్ గారికి ధన్యవాదాలు తెలియజేసారు. మరియు సామాజిక సంస్కర్త, మహిళల విద్య కోసం, వివక్షలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన వీరనారి సావిత్రిబాయి పూలే గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలికిఘనంగానివాళులు అర్పించారు.





కార్యక్రమంలో కురవి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులుఅంబటివీరభద్రం,మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ గారు,నియోజకవర్గ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్ గారు,మహబూబాద్ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్ గారు,పిఏసిస్. చైర్మన్ గార్లపాటి వెంకటరెడ్డి గారు,కురవి మండల ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు గారు,మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గారు,మండల ఉపాధ్యక్షులు మాలోత్ లింగ్యా నాయక్ గారు, సిరోల్ మండలం ఉపాధ్యక్షులు మలిశేటి వేణు,కురవి మండల టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్ గారు,టౌన్ ఉపాధ్యక్షులు బాధే వీరభద్రం గారు,కురవి మండల యూత్ అధ్యక్షులు దడిగల శరత్,యూత్ ఉపాధ్యక్షులు కొర్ని అనిల్,ఆలయ ధర్మకర్తలు చిన్నం గణేష్,దొంగల జనార్దన్ రెడ్డి,వెంపటి శ్రీను,మార్కెట్ డైరెక్టర్ ఆవుల కందయ్య,కురవి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కామిండ్ల వీరన్న,గ్రామపార్టీ అధ్యక్షులు బండి మల్లయ్య,బట్టు ఉప్పలయ్య,కోడి రాములు, కనకటి వీరన్న,రాజు నాయక్,గాండ్ల సతీష్, కందికొండ ఉపాధ్యక్షులు బత్తుల వీరన్న, కురవి మండల సీనియర్ నాయకులు శ్యామల శ్రీనివాస్,మిర్యాల లక్ష్మయ్య బానోతు లక్ష్మణ్ నాయక్,డాక్టర్ వీరన్న,భూక్య మోతిలాల్,కళ్లెపు శ్రీనివాస్,బండి సైదులు,అజ్మీర నరేష్,యూత్ నాయకులు మాలోతు గణేష్ నాయక్,రాయల నరేష్,యాకేష్,ఇరుగుశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి

జనసముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి హుజురాబాద్ మార్చ్ 10 )

మహాసాధ్వి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి హుజురాబాద్ లో జ్యోతిరావు పూలే జయంతి కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద ఘనంగా జరిగింది, ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నాయకులందరూ ఘనంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ తాను మొదట విద్య నేర్చుకుని తర్వాత భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా అవతరించి పేద ప్రజలకు మహారాష్ట్ర ప్రాంతంలో విద్యలయాలు స్థాపించి పేద వర్గాల పిల్లలకు చదువును నేర్పించారని తర్వాత జ్యోతిరావు పూలే దంపతులు వృద్ధులకు, వితంతువులకు వసతి గృహాలు ఏర్పాటు చేసి మానవత్వాన్ని చాటుకున్నారని వారి సేవలను గుర్తు చేసుకున్నారు. సావిత్రిబాయి పూలే జీవితం నేటి మహిళలకు ఆదర్శమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో హుజరాబాద్ మునిసిపల్ కమిషనర్ కింసారపు సమ్మయ్య, జ్యోతిరావు పూలే జయంతి కమిటీ



చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గందే రాధిక, కొలిపాక శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి కమిటీ చైర్మన్ మహమ్మద్ కాలిక్ హుస్సేన్, మహిళా కాంగ్రెస్ నాయకులు యేముల పుష్పలత , సొల్లు సునీత , పుల్ల రాధ, గోస్కుల నాగమణి, మల్లీశ్వరి, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, సొల్లు బాబు, కొలిపాక సమ్మయ్య, వేల్పుల రత్నం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్, వేల్పుల ప్రభాకర్, మొలుగు ప్రభాకర్, తులసి లక్ష్మణమూర్తి, మార్త రవీందర్, ఇల్లందుల సమ్మయ్య, ఎర్ర శ్రీధర్ ,బొరగాల సారయ్య, పశుల స్వామి, నిడదొడ్డిరాజు, తదితరులు పాల్గొన్నారు

# మంద కృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు నిరాహార దీక్షలు

జనసముద్ర న్యూస్ మార్చి 10 హుజూర్నగర్ నియోజకవర్గం:

సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం పట్టణ కమిటీ ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి, ఎం జె ఎఫ్ అన్ని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నాయకులకు ఉద్యమ నిరాహార దీక్షలు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ త్రీ లతో పాటు అన్ని ఉద్యోగ నియామకాలు ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హుజూర్నగర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని అనుబంధ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు వారి యొక్క మండల పరిధిలోని నియోజకవర్గ పరిధిలో నిరాహార దీక్షలు చేయాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేస్తున్నాను ఈ నిరాహార దీక్షలు జరుగుతున్నాయి.





ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ ఎం జె ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఒగ్గు విశాఖ మాదిగ ఎం ఎస్ పి గుండె పొంగు బాబూ మాదిగ హుజూర్నగర్ ఎంఆర్పిఎస్ టౌన్ అధ్యక్షులు చింతిరాల నాగయ్య మాదిగ అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు మీసాల ప్రధాన కార్యదర్శి మేళచెరువు నాగరాజు మేళ్లచెరువు రవీందర్ ఎంఆర్పిఎస్ నాయకులు మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# 25 కిలోల బియ్యం అందజేత



జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం మార్చ్ 10 మెదక్ జిల్లా చిన్నశంకరంపేటపట్టణంలోనితహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏ లక్ష్మి నరసమ్మకు 25 కిలోల బియ్యండిప్యూటీ తాహాసిల్దార్ టి శ్రీనివాస్ అందించారు.

ఈ కార్యక్రమంలో తహాసిల్దార్ మాన్నన్ మండల సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ కుమార్ మృతి


హుజూర్నగర్ నియోజకవర్గం సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ కోర్టు సమీపంలో జరిగిన రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటన లో హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుమార్ కు తీవ్రగాయాలు.మెరుగైన వైద్యం కోసం ఖమ్మం కు తరలిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందారు



# మిర్చి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి : సామాజిక కార్యకర్త,లాయర్ కర్నె రవి.

జనసముద్రం న్యూస్, మణుగూరు, మార్చి 10.

భద్రాద్రికొత్తగూడెంజిల్లా,పినపాక మండలం,వెంకట్రావుపేట గ్రామంలో సోమవారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో పోనగంటి పురుషోత్తం పొలంలో ఉన్నటువంటి 70 క్వింటల మిర్చి కి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు అని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పంట పూర్తిగా కాలిపోవడంతో రైతు కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న సంఘటన తెలుసుకొని సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి హుటాహుటిన వెంకట్రావుపేటకు చేరుకొని రైతును కలిసి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కర్నే రవి మాట్లాడుతూ లక్షల రూపాయల పంట నష్టం వాటిల్లడంతో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొన్నగంటి పురుషోత్తం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని 15 లక్షల ఆస్తి నష్ట ఉండొచ్చని భావిస్తున్నారు. మీరు అధైర్య పడొద్దు అని రైతు కుటుంబానికి ధైర్యం చెప్పారు. రైతును ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# విద్యార్థి మృతి పై విచారణ జరపాలి ఐటీడీఏ అధికారికి వినతి



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 10

ఇచ్చోడ లోని ప్రభుత్వ బాలిక ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని లాలిత్య అనుమానస్పదంగా మృతి చెందడంతో ఆమె మృతిపై వెంటనే విచారణ జరపాలని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ఆత్రం నగేష్ అన్నారు. అనంతరం ఉట్నూర్ ఐటిడిఏ పి ఓ కుష్బూ గుప్తకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామూలుగా విద్యార్థికి జ్వరం ఉండడంతో హాస్టల్ వార్డెన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెప్పడంతో పట్టించుకోకపోవడంతో వాళ్ళ నిర్లక్ష్యం ద్వారా విద్యార్థిని మృతి చెందింది. మృతికి కారణమైన హాస్టల్ వాడన్ ప్రధానోపాధ్యాయురాలపై చట్టరీత్యా చర్యలు తీసుకొని విద్యార్థి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

జనసముద్రం న్యూస్ , పినపాక, మార్చి 10.



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి కనీస వసతి సదుపాయాలను కల్పించే లక్ష్యంగా అర్హత ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును అందిస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం,భూపాలపట్నం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం అమలులో విఫలమైందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలను గుర్తించి పారదర్శకంగా వారికి అనువైన సొంత ఇంటి స్థలాల్లోనే ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తుందన్నారు. దశలవారీగా పేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని, కనీస సదుపాయాలైన కూడు, గూడు, విద్యా వైద్యం, ఉపాధి కల్పించి, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న, పేదలకు అందించే సంక్షేమ పథకాలను విస్మరించబోమని అన్నారు.ఈ కార్యక్రమంలో పినపాక తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపిడిఓ సునీల్ కుమార్, ఎంపీఓ కే వెంకటేశ్వరరావు, పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు పోలీసులను మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తా అదిలాబాద్ నూతన ఎస్పీ అఖిల్ మహాజన్

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మార్చి 10



నూతన ఆలోచన పద్ధతిలో పోలీసులు ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు కృషి చేస్తానని అదిలాబాద్ జిల్లా నూతన ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. రాష్ట్రంలో జరిగిన ఐపీఎస్ బదిలీలో భాగంగా అదిలాబాద్ జిల్లాకు బదిలీపై వచ్చిన ఆయన సోమవారం స్థానిక ముఖ్య కార్యాలయం నందు ఎస్పీగా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదిలాబాద్ జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్నందున సరిహద్దు పై ప్రత్యేకత సృష్టి సాధించి ఎలాంటి ఆ సంఘటిత కార్యకలాపాలు జరగకుండా కట్టడి చేస్తామని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా క్రిమినల్ యాక్టివిటీస్ లేకుండా నేరాలను నియంత్రించడం శాంతి భద్రతల పరిరక్షణ ప్రధాన దయంగా అని తెలిపారు. జిల్లాలో గంజాయి మరియు మాదకద్రవ్యాలపై ప్రత్యేక దృష్టి సాధించి. గంజాయి పండించడంవాడకం లాంటివాటిని మరింత ప్రత్యేక దృష్టి సాధిస్తామని తెలిపారు. రౌడీలు గ్యాంగ్ స్టార్లు లేకుండా హిస్టరీ షిట్లను ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని పర్యవేక్షిస్తూ నియంత్రిస్తామని తెలియజేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య పై మరియు జిల్లాలో ఎలాంటి సంఘవిద్రోహశక్తుల సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తామని తెలియజేశారు. ప్రజలు పోలీసులు మీడియా మిత్రులు అందరూ కలిసికట్టుగా అదిలాబాద్ జిల్లా ఉన్నత స్థానానికి ఎదిగేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఅదనపు ఎస్పి బి. సురేందర్ రావు డీఎస్పీలు పోతారం శ్రీనివాస్ ఎల్ జీవన్ రెడ్డి సిహెచ్ నాగేందర్. ఎస్సైలు సీఐలు పోలీస్ సిబ్బంది తదితరులు ఎస్పీకి ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు.


# సిఎం రేవంత్,ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ గార్ల చిత్రపటానికి పాలాభిషేకం.



జన సముద్రం న్యూస్( డోర్నకల్ డివిజన్ సిరోల్ మండలం)

సమీకృత గురుకులాలకు 11వేల కోట్ల రూపాయలనిధులు విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.ప్రభుత్వ విప్,డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ ల చిత్రపటాలకు పాలాభిషేకం సిరోల్ మండల లోని కొత్తూరు (సి) కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగింది.ఈసందర్భంగా సిరోల్ మండలం ఉపాధ్యక్షులు మలిచెట్టు వేణు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 55 సమీకృత గురుకులాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి మరియు గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ( సి) కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదంతో మిరప కళ్లెంలో ఆరబెట్టిన 70 కింటల మిర్చి దగ్ధం.





జనసముద్రం న్యూస్ , పినపాక, మార్చి 10

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, వెంకట్రావుపేట గ్రామంలో కళ్లంలో ఆరబెట్టిన మిర్చిని గుర్తుతెలియని దుండగులు తగలబెట్టారు. ఈ ఘటనలో సుమారు 70 క్వింటాల మిర్చి దగ్ధమైనట్లు రైతు పురుషోత్తం ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి అయిందని రైతు, రైతు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం సుమారు 11 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. భారీగా మిర్చి దగ్ధం అవడంతో ఆ ఘాటుకి ఊర్లో జనం కొన్ని గంటల పాటు అతలాకుతులమయ్యారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఇలా చేయడం ఏంటి ఎవరు చేశారో ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు. గ్రామానికి చెందిన రైతు పురుషోత్తం లక్షల రూపాయల అప్పులు చేసి కౌలుకు తీసుకొని ఆరు ఎకరాల మిర్చి పంటను సాగు చేశాడని పంటను కోసి తోటకు సమీపంలో అదే గ్రామంలో ఎండబెట్టగా ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పంటకు నిప్పు పెట్టడంతో 70 క్వింటాల పంట దగ్ధమైందని స్థానికులు అధికారులకు తెలియజేశారు .ఈ బయ్యారం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ జాగిలం సహాయంతో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజకుమార్ దర్యాప్తు వేగవంతం చేశారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలియజేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు దగ్ధమైనపంటనుపరిశీలించి పంచనామా నిర్వహించారు. సంఘటనా స్థలాన్ని తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్కుమార్,ఎంపీ ఓ వెంకటేశ్వరరావు పరిశీలించారు.

# గురుకుల్ విద్యాలయంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రవహిస్తున్న మురికి నీరు తీవ్ర ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

## కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన వాకర్ అసోసియేషన్ సభ్యులు పల్లె విజయ్ గౌడ్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (మార్చి. 10)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధి గురుకుల విద్యాలయం ఎన్నో ఏళ్లుగా ప్రవేశిస్తున్న మురికి నీరు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు వాకర్స్,యువకులు దీని పై సోమవారం రోజున ఘట్కేసర్ మునిసిపల్ కమీషనర్ కి వినతి పత్రం అందచేసిన పల్లె విజయ్ గౌడ్ ఘట్కేసర్ యువత గురుకుల్ కళాశాలలో ఉన్న సమస్యను ఓపెన్ డ్రైనేజీ ని పైప్ లైన్ వేయించలని కోరడం జరిగింది.వాటర్ ట్యాంక్ ఓపెన్ ఉండటం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది,దీనిపై స్పందించిన ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్,పైన తెలిపిన ఓపెన్ డ్రైనేజీ ని సందర్శించి సమస్యను పరిష్కరిం చేసేలా కృషి చేస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో నజీర్,దుండిగల ప్రకాష్,కౌకూరి రవికాంత్ ముదిరాజ్,సంజయ్ గౌడ్,గణేష్ గౌడ్,గుండ్ల శ్రీను,మోహన్,పాముల నితిన్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన రైతులు



యాదాద్రి భువనగిరి జిల్లా (మార్చి. 10)జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండలం బ్రాహ్మణ పల్లి గ్రామ పరిధిలో బునాది గాని కాలువ గండి రైతులు ఇబ్బంది పడుతున్న సమయంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి రైతులతో కలసి గండి పూడ్చి,కాలువను సరి చేయడం జరిగింది.సరి అయిన సమయంలో గండిని,పూర్తి కాలువను సరిచేసినందుకు రైతులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపినారు.

# గిరిజనుల హక్కుల సాధనకై చలో మానుకోట ను విజయవంతం చేయండి

## మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు లంబాడి హక్కుల పోరాట సమితి బోడ రమేష్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మర్చి 10

మహబూబాబాద్ నెహ్రూ సెంటర్ లో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 30న మానుకోటలో గిరిజనుల హక్కుల సాధనకై జరిగే సభను విజయవంతం చేయాలని కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 12 శాతం గల జనాభా కలిగి ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గిరిజనులు అందరూ గంపగుత్తగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎంపీలను గెలిపించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్నా కూడా గిరిజనులకు సంబంధించిన ఎస్టీ కార్పొరేషన్ నిధులు గాని, ట్రైకార్ లోన్లు గాని, గిరిజనుల అభివృద్ధి కోసం ఎటువంటి ఒక్క రూపాయి కూడా బడ్జెట్ విడుదల చేయలేదని అన్నారు. అదేవిధంగా లంబాడి సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్క ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. గెలిచిన లంబాడి సామాజిక వర్గం ఎమ్మెల్యేలలో ఒకరికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా లంబాడీల మాతృభాషా ఆయన గోర్ బోలి ను గుర్తించి రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సమగ్రమైన కుల గణన చేపట్టి రాష్ట్రంలో 12 శాతం, కేంద్రంలో 14 శాతం వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. కుల వర్గీకరణలో క్రీమీలేయర్ ను పాటించి రిజర్వేషన్లను జీరో చేసే కుట్రను విరమించుకోవాలన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి తండాల, గుడాల గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి వాటి అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ చట్టాలను 100% అమలు చేయాలని



అన్నారు. మైదాన ప్రాంతాలలో ఉండే ప్రతి జిల్లాలలో మైదాన ప్రాంత ఐటిడిఏ లను ఏర్పాటు చేసి గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విధానంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని అన్నారు. అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియం ను ఏర్పాటు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో లంబాడీల కోసం కమ్యూనిటీ హాల్ లను నిర్మించాలని కోరారు. గురుకులాలు, ఆశ్రమ హాస్టల్ లలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రెవిన్యూ చట్టాన్ని వెంటనే అమలు చేసి గిరిజనులకు సంబంధించిన భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇప్పించి గిరిజనుల భూములు కబ్జాకు గురికాకుండా చూడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కేలోత్ మల్సూర్ నాయక్, బాదావత్ బిక్షం నాయక్, భగవత్ నరేష్ నాయక్, ధరావత్ హాతిరం నాయక్, భూక్య శీను నాయక్, గూగులోతు చక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ కరాటే చాంపియన్ - 2025 రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో రాష్ట్ర స్థాయిలో కాంస్య పతకం ను గెలుపొందిన

**- మహర్షి విద్యాలయ సి.బి. యస్.ఇ. హైస్కూల్ విద్యార్థి భూక్య భరత్ నాయక్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మర్చి 10

మహబూబాబాద్జిల్లా విద్యార్థి తేది. 09.03.2025, న హైదరాబాద్ గచ్చిబౌలి లోని ఇండోర్ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తెలంగాణ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ –2025 రాష్ట్ర స్థాయి పోటీలను హైదరాబాద్ లోని గచ్చిబౌలి లో నిన్న ఘనంగా నిర్వహించింది

ఈ యొక్క పోటిలో మహర్షి విద్యాలయ సి.బి.యస్.ఇ హైస్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న బాలుతండ, హరిదాస్ తండ గ్రామము, రాజోలు, కురవి మండలానికి చెందిన భూక్య భరత్ నాయక్ కరాటే రాష్ట్ర స్థాయిలో అండర్ ముప్పై ఒకటి కిలోల విభాగంలో తృతీయ స్థానంలో కాంస్య పతకం బ్రాంజ్ మెడల్ లో విజయం సాదించారు అనంతరం తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డు అసోషషన్ మరియు కిఓ వైస్ ప్రెసిడెంట్ బి. మహేష్ కుమార్ గౌడ్, స్టేట్ జనరల్ సెక్రటరీ యస్. ఎల్. నరసింహారెడ్డి , స్టేట్ ట్రెజరర్ యం. రామస్వామి ల చేతుల మీదుగా పతకం అందుకొన్నారు ఈ యొక్క రాష్ట్ర స్థాయి కాంస్య పతకం విజయం సాధించటానికి విశేషంగా కృషి చేసినలిమహర్షి విద్యాలయ కరాటే కోచ్ మరియు



కరాటే అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా సెక్రటరీ యం.డి .అమీర్ పాషా, మహర్షి విద్యాలయ కరస్పాండెంట్ యం. సుధ అర్జున్ రెడ్డి మరియు స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ కు వారి యొక్క తల్లిదండ్రులు ప్రముఖ సామాజిక వేత్త, ప్రొఫెషనల్ మల్టి పర్పస్ ఇంటర్నేషనల్ సోషల్ వర్కర్, ప్రపంచ శాంతి అవార్డు, మహాత్మ గాంధి జాతీయ శాంతి అవార్డు మరియు మదర్ థెరీసా మెమోరియల్ అవార్డు గ్రహీత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ జాతీయ అవార్డు, జ్యోతిబాపులే నషనల్ ఫెలోషిప్ అవార్డు, లైఫ్ టైమ్ గోల్డెన్ అచీవ్మెంట్ అవార్డు మరియు తెలంగాణ స్టేట్ సేవరత్న అవార్డు ల గ్రహీత భూక్య బాలు నాయక్, స్వర్ణ లత




దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు అనంతరం రాష్ట్ర స్థాయిలో పతకం మరియు గతంతో జాతీయ స్థాయి కరాటే పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన కరాటే క్రీడాకారుడు భూక్య భరత్ నాయక్ కి స్థానిక మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పొరిక బలరాం నాయక్ డోర్నకల్ ఏం.ఎల్.ఏ మరియు ప్రభుత్వ విప్ డాక్టర్జాటోతురాంచందర్ నాయక్ మహబూబాబాద్ ఏం.ఎల్.ఏ డాక్టర్.భూక్య మురళీ నాయక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జెన్న రెడ్డి భరత్ చందర్ రెడ్డి రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ మహర్షి విద్యాలయ స్కూల్ యాజమాన్యం భూక్య భరత్ నాయక్ కు ప్రత్యేకంగ అభినందించి భవిష్యత్ లో ఇంక మరిన్ని మెడల్స్ సాధించి తల్లిదండ్రులకు , గురువులకు మరియు దేశానికి మంచి పేరు తీసుకు రావాలనిమరియుఉన్నంతశిఖరాలకుఅదిరోధించాల ని పేర్కొన్నారు

# మహిళలు హక్కుల రక్షణ కోసం పోరాడాలి

## గిరిజన సామజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మర్చి 10

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రథం ఎడ్యుకేషన్ఫౌండేషన్ఆధ్వర్యంలోఘనంగానిర్వహిం చారు. ఈ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుగులోత్ కిషన్ నాయక్ గిరిజన సామాజిక ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, అంబేద్కర్ వాది ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ మహిళల కోసం మహిళా దినోత్సవం ప్రకటించి 115 సంవత్సరాలు అవుతున్న గాని రాజ్యాంగం లో మహిళలకు ప్రత్యేక చట్టాలు, పథకాలు ఉన్న గాని నేటికీ లేవు. మహిళా ల మీద



అత్యాచారాలు,అసమానతలు,దౌర్జన్యాలు,మహిళాలు అంటే వివక్షత ఇంకా నేటికీ కొనసాగుతుంది.

మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని విద్యా పరంగా అభివృద్ధి పదంలో కొనసాగాలని గొప్పగా ఎదగాలి అని, ఎదిగి తమ హక్కుల కోసం దోపిడీ వివక్షత లేని, అసమానతలు లేని, సమాజం కోసం పోరాటం లో ముందుకు సాగాలని, మహిళలకు మగవారితో సమానంగా గౌరవం కోసం పోరాటం చేయాలని కిషన్ నాయక్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం ప్రథం ఎడ్యుకేషన్ పౌండేషన్ సమనవ్య కర్త భూక్యా ప్రవంతి, కుసుమ వసంత సారథ్యంలో నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మహిళా లకు, బాలబాలికలకు పాటలు, నృత్య పోటీలు మరియు వివిధ సంస్కృత కార్యక్రమం నిర్వహించి పాల్గొన్న వారికి కిషన్ నాయక్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమం లో వివిధ శాఖలలో ఉద్యోగిని లు, గుండు సులోచన అంగన్వాడీ టీచర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, బానోత్ పున్నమి, ప్రతుషా, భూక్యా జ్యోతి, భారతి, సావిత్రి, లకావత్ విజయ, బాలబాలికలు పాల్గొన్నారు.

# కార్మికుని మృతినీ గని ప్రమాదంగా గుర్తించాలి

## హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు

జనసముద్రం న్యూస్ జైపూర్ మార్చి 10:

జైపూర్ మండలంలోని ఇందారం 1ఏ గనిలో సోమవారం పసునూరి రామచందర్ జనరల్ మజ్దూర్ అనే కార్మికుడు విధినిర్వహణలో గనిలో చనిపోవడం జరిగింది. చనిపోయిన కార్మికుని గని ప్రమాదంగా గుర్తించి కోటి రూపాయల స్పెషల్ ఎక్స్గ్రేషియా చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని హెచ్ ఎం ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గతంలో సంస్థలో యువ కార్మికులు విధినిర్వహణలో చనిపోవడం జరిగింది కానీ గని ప్రమాదంగా గుర్తించకుండా గెలిచిన యూనియన్లు సింగరేణి యాజమాన్యం తప్పించుకోవడం మూలంగా చనిపోయిన కార్మికుల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం విధి నిర్వహణలో కార్మికుడు ఏ కారణం చేత చనిపోయిన ఇన్సూరెన్స్, మరియు కార్మికులకు యాదృచ్ఛికంగా రావలసిన బెనిఫిట్స్ కాకుండా స్పెషల్ ఎక్స్గ్రేషియా కోటి రూపాయలు చెల్లించాలని హెచ్ఎంఎస్ నాయకులు తెలిపారు. గనిలో కార్మికుడు ఉదయం షిఫ్టులో అకస్మాత్తుగా మాట్లాడుతూ కుప్పకూలి పడిపోవడం వల్ల నుదుటిపై గాయమై రక్తశ్రావం కూడా జరిగింది. ఆ సమయంలోనే కార్మికుడు చనిపోయాడు.కానీ కొంతమంది గని పై అధికారులకు పని స్థలంలోని చనిపోలేదని సి పి ఆర్ చేశామని, ఫస్ట్ ఎయిడ్ నిర్వహించామని చెబుతున్నది పూర్తిగా అవాస్తవం. జీరో మ్యాన్ రైటింగ్ వద్ద ఫస్ట్ ఎయిడ్ స్టేషన్ లేదు. ఫస్ట్ ఎయిర్ స్టేషన్లో ఆక్సిజన్ గుండె సంబంధించిన మందులు ఇలాంటివి కూడా అందుబాటులో ఉంచడం లేదు. సి పి



ఆర్ పట్ల అవగాహన ఉన్న కార్మికులను అందుబాటులో ఉంచడం లేదు. దీని మూలంగా కూడా యువ కార్మికులు హఠాత్ మరణానికి గురికావడం జరుగుతుంది. గతంలో కూడా ఐ కె 1ఎ గనిలో శ్రీనివాస్ అనే యువ కార్మికుడు చనిపోవడం జరిగింది. కార్మికులు చనిపోయిన తర్వాత కార్మికులతోని పని స్థలాల్లో ఉన్న ప్రత్యక్ష సాక్షులుగా ఉన్న కార్మికులను ఎవర్ని కూడా అంబులెన్స్ లో దవాఖానకు పంపకుండా దవాఖానకు రాకుండా కొంతమంది గని అధికారులు గని వద్దనే ఉండి రిపోర్టును తమకు అనుకూలంగామార్చుకునేప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కొంతమంది ఓవర్ మెన్లు, అండర్ మేనేజర్లు కార్మికులను వేధించడమే పనిగా పెట్టుకున్నారు. రక్షణ పై నిర్లక్ష్యం వహిస్తున్నారు .వీరి పద్ధతులపై పై అధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందనీ హెచ్ఎంఎస్ నాయకులు స్పష్టం చేశారు.

# మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రిబాయి పూలే. డి ఎస్ ఎఫ్ ఐ (డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి

**- డి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర నాయకులు కెలోత్ సాయి కుమార్**
**- గుగులోతు సూర్య ప్రకాష్......!!**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మర్చి 10

మహబూబాబాద్ జిల్లాలో మనదేశంలో మొదటి మహిళాఉపాధ్యాయురాలుమహిళలకుమొదటిపాఠశా ల స్థాపించిన, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అని, సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్నకాలంలోతొలిభారతీయమహిళాఉపాధ్యాయురా లిగా ఎదిగిన గొప్ప మహిళ సావిత్రిబాయి పూలేఅనికొనియాడుతూమహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డి ఎస్ ఎఫ్ ఐఆధ్వర్యంలో వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సాయి కుమార్ ,సూర్య ప్రకాష్ లు మాట్లాడుతూ... అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపుకట్టుబాట్లను,మనువాద సంప్రదాయాలను, ఆధిపత్యవర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు





ప్రారంభించి సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి ఆమెను ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు...

భారతదేశ చరిత్రలోనే సామాజిక విప్లవకారుడిగా ఘనతకెక్కిన జ్యోతిబా పూలే సతీమణి "సావిత్రిబాయి పూలే"., కులమతాల పేరుతో తరతరాలుగా అణచివేతకు గురైన నిమ్నజాతి ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మ జ్యోతిభాపూలే అర్థాంగి ఆమె. భర్తకు తగ్గ భార్యగా సావిత్రి కూడా ఎన్నో ఉద్యమాల్లో పాల్గొన్నారు.భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ, ముఖ్యంగా అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువు కొనేందుకు ఆమె పాఠశాలలు సైతం ప్రారంభించారు....

విద్యార్థినిలు కూడా సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి అన్ని రంగాల్లో రాణించాలని కోరుతున్నాను. సమాజంలో తల్లిదండ్రులు బాల్యవివాహాలను జరిపించ కుండా తమ పిల్లలను మంచి చదువులు చదివేళా ప్రోత్సహించాలి. దేశంలో ఆడపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టేలా ప్రభుత్వాలు కూడా కఠినమైనచట్టాలు తీసుకురావాలి, అమలు చేయాలి. సావిత్రి బాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం... క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే కీ.శే. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా నేడు వర్ధంతి సందర్భంగా ఆమెకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎఫ్ఐ నాయకులు అజ్మీరావీరన్న,తరుణ్,అరుణ,లావణ్య,వెన్నెల,గాయత్రి విద్యార్థినులు పాల్గొన్నారు..

# రైల్వే బ్రిడ్జ్ పనులు ఆలస్యం ఎందుకు..?

## కొమ్మిడి మహిపాల్ రెడ్డి





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మార్చి.10)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని రైల్వే బ్రిడ్జి పనులు ఎందుకు ఆలస్యమని ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ఏర్పాటు చేసే ప్రజావాణిలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డికి మరియు బాల్కంపేట రహదారులు మరియు భవనాల శాఖ కార్యాలయంలో సూపరిండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావుకి వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం బ్రిడ్జి పనులు నత్తనడకన నడుస్తున్నాయి.

కాంట్రాటర్ ని సంప్రదిస్తే నిధులు రావడంలేదని అందుకే చేయడం లేదని అంటున్నారని,నిధులు వస్తేనే పనులు చేయాలి అని ఎక్కడైనా నిబంధన ఎక్కడ లేవని పూర్తయిన కాలం 18 నెలలు,దయచేసి కాంట్రాక్టర్ ఈవోటి దరఖాస్తు చేస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ నిధులు ఇస్తేనే పని పూర్తి చేస్తా అని బ్రిడ్జ్ పనుల ఒప్పందంలో నిబంధన పెట్టారా అతని సాల్వెన్సీ చూసే పనులు ఇచ్చారు,మరి ఎందుకు ఆలస్యం అవుతుందని పనులు ఆలస్యం కారణంగా ఎంతో మంది తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.ఇరుకయినా సందులలో వెళుతు గాయల పాలు అవుతున్నారు త్వరగా బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని మీడియా ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కట్ట మధుసూదన్ రెడ్డి,మున్సిపల్ యువ మోర్చా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
www.janasamudram.com
www.epaper.janasamudram.com
సంప్రదించండి..9494184136

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ మార్చి 10

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు,

సోమవారంకలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి లతొ కలసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు,

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు,

ఈ సోమవారం డోర్నకల్ మండలం, బూర్గపహాడ్ గ్రామానికీ చెందిన అప్పారావు గ్రామంలో ఉన్న రావిచెట్టువ్రేళ్ళవలనతమ ఇల్లు పగుళ్ల వస్తున్నాయని వెంటనే పరిష్కరించాలని దరఖాస్తు చేశారు,





మహబూబాబాద్ మండలం బేతోలు కూ చెందిన భూక్యా బుజ్జి, భూమి సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు చేశారు,

కురవి మండలం కందికొండ గ్రామానికీ చెందిన చిలుకపెల్లిముత్తిలింగం,స్వాతంత్ర సమరయోధులకు ఇళ్ల స్థలాలు వ్యవసాయ భూమి ఇవ్వాలని దరఖాస్తు చేశారు,

వ్యవసాయ శాఖ 3, డిపిఓ 3, డి ఆర్ డి ఓ 4, ఎస్టీ వెల్ఫేర్ 3, ఎంపీడీవో బయ్యారం 5, డోర్నకల్ 3, మహబూబాబాద్ 3, తహసిల్దార్ కేసముద్రం 4, మహబూబాబాద్ 3, తదితర విభాగాలకు చెందిన (84) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు,

ఈ ప్రజావాణి కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఈఓ ఏ. రవిందర్ రెడ్డి, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, డిడి సురేష్ గ్రౌండ్ వాటర్, డి పి ఓ హరి ప్రసాద్, డి ఎం కృష్ణవేణి, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలనఅధికారిపవన్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మరణం పట్ల ఉన్నత అధికారులతో విచారణ జరపించాలి.

## ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర శాఖ మరియు పి డి ఎస్ యు జిల్లా శాఖ

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 10

ఆధ్వర్యంలో కుమ్రం భీం భవన్ లో మీడియ సమావేశంలో ఎవిఎస్పి రాష్ట్ర కన్వీనర్ ఆడ నర్సింగ్ రావ్ మాట్లాడుతూ....

–ఇచ్చోడ మండలంలోని బాలికల

గిరిజన ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదవ తరగతి బాలిక అనుమానాస్పద మృతి. ఇప్పటికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం, సరైన పర్యవేక్షణ లేకపోవడంతో నేల రాలుతున్న పసిప్రాణాలు.. భావి భారత పౌరులు, ఇప్పటికి గురుకులాల్లో 83 మంది మరణించారు గురుకులాల్లో మరియు ఆశ్రమ పాఠశాలలో పసిపిల్లలు పిట్టల రాలిపోతున్నాయి పట్టించుకోని ప్రభుత్వం యంత్రాంగం ఎప్పటికైనా స్పందించలిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిమృతిచేందడం పట్ల తక్షణమే ఉన్నత అధికారులతో విచారణ జరిపి బాధ్యులైన వారిపైన శాఖపరచర్యలు తీసుకొవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేస్తున్నాం,

రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలలో ఇప్పటి చాలా మందివిధ్యార్థులు మరణించిన రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి చర్యలు చెప్పకపోవడం విచారకారం అన్నారు.రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలలు పైన ప్రభుత్వం ,గిరిజన సంక్షేమ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గిరిజన విధ్యార్థుల



ప్రాణాలకువిలువలేదా అని ప్రశ్నించారు?నాణ్యమైన ఆహారం ,మౌళిక సౌకార్యాలు,నాణ్యమైన విధ్యా అందని ద్రాక్షగా మారిందని వారు ఆవేధన వ్యక్తం చేశారు,9వతరగతి విద్యార్థి మరణానికి గల కారణాలను రాష్ట్ర ప్రభుత్వం,అధికారయంత్రంగం బహిర్గతం చేయాలన్నారు,విద్యార్థిని కుటుంబ సభ్యులకు ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం,తో పాటు 50లక్షలరూపాయాలఆర్థిక సహాయం అందించాలని వారు డిమాండ్ చేశారు,రాష్ట్రంలో విధ్యార్థులు చనిపోతున్నాప్రభుత్వానికి,ప్రభుత్వంలోనిప్రజాప్రతిని ధులకుఏలాంటిచలనంలేదన్నారు,విధ్యార్థులమరణల పైన తప్పకుండ ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు,విధ్యార్థులమరణలు అనేక జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం తమకు ఏలాంటి సంబంధం లేదు అనుట్లు వ్యవహారించిడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు మరణించిన 9వ తరగతి విద్యార్థినికి న్యాయం చేయక పోతే ఉట్నూర్ ఐటిడిఏ ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తాం మన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ ఆడ నర్సింగ్ రావ్ మరియు పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సిడం సాయికుమార్, పి డి ఎస్ యు జిల్లా నాయకులు.తొడసం రాము, మాడవి రవి కొడప ఆకాష్ తదితరులు పాల్గొన్నారు

# ఉట్నూర్ లో వేడ్మా ఫౌండేషన్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంబించిన

## శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ నియోజకవర్గ
జనసముద్రం న్యూస్ మార్చి 10

వేడ్మా ఫౌండేషన్ వ్యవస్థాపకులు – ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలో వెడ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యాలయంను ఎమ్మెల్యే ప్రారంభించారు.

అనంతరం తొలి మహిళా ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిస్సాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సేవ చేయాలన్న తపనతో వెడ్మ ఫౌండేషన్ ను స్థాపించడం జరిగిందన్నారు.ఇప్పటికే అనేకమంది నిస్సాయ స్థితిలో ఉన్న పేదలకు ఆర్థిక చేయూతను అందించామని, భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి తమ సంస్థ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలోని విద్యార్థులకు,రైతులకు అన్ని విధాలుగా అండగా నిలవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు తమ పంట పొలాలలో రసాయానిక ఎరువుల వాడకాన్ని తగ్గించి,సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు.విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.



సావిత్రిబాయిపూలేజీవితంఅందరికీఆదర్శం కావాలన్నారు. స్త్రీల విద్యాభివృద్ధికి వారు చేసీన కృషి చిరస్మరణీయమని అన్నారు.ప్రతి మహిళ సావిత్రి బాయిను ఆదర్శంగా తీసుకుని,వారిఅడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం 14మంది డిగ్రీ కళాశాల విద్యార్థులకు పీజీ ప్రిపరేషన్ కోసం పుస్తకాలను అందజేశారు.నిరుపేదలకు దుప్పట్లతో పాటు రైతులకు మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెడ్మ ఫౌండేషన్ సభ్యులు,మార్కెట్ కమిటి చైర్మన్లు, వైస్ చైర్మన్లు,మాజీ మున్సిపల్ చైర్మన్లు,పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,విద్యార్థులు,మహిళలు,ఉపాధ్యాయులు,తదిత రులు పాల్గొన్నారు.

# మహిళల పాత్ర అన్ని రంగాలలో చాలా కీలకమైనది



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ మార్చి 10

ఉట్నూర్ కుటుంబాన్ని తీర్చి దిద్దడం నుంచి దేశాన్ని పాలించే వరకు మహిళల పాత్ర కీలక మైన దని పేర్కొన్నారు. సోమవారం కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా ఐటిడిఏ మహిళ ఉద్యోగులకు ప్రాజెక్ట్ అధికారి కుశుబుగుప్త శు భాకాంక్షలు తెలిపారు,మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు సామాజికంగా ఎంతో తోడ్పా టు అందిస్తున్నారని, దేశ ప్రథమ పౌరురాలి స్థానంతో పాటు ముఖ్య మంత్రులు, మంత్రులు, ఐఎఎస్, ఐపీఎస్, ఆర్మీ, నేవి, ఎయిర్ ఫోర్స్, శాస్త్రవేత్తలుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. మహిళలు సాధిస్తు న్న విజయాలకు గుర్తింపునిచ్చి వారిని మరింత ప్రోత్సహించాలన్నారు. మహిళలకుఆత్మస్థైర్యమే గొప్ప ఆయుధమని పేర్కొన్నారు. ఐటీడీఏ కార్యాలయానికి సేవలందించిన మహిళ ఉద్యోగులను లంచ్ బాక్స్ బహుమానంగా అందజేశారు . ఈకార్యక్రమంలోఐటిడిఎమహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

# దాక్షాయిని దేవి సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రముఖులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (మార్చి.10)

మేడ్చల్ మున్సిపాలిటీలోని దాక్షాయిని దేవి సామేత రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వాహకుల ఆహ్వానం మేరకు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్,మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ ఆర్టిఏ మెంబర్ తూముకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిలి జైపాల్ రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేములశ్రీనివాస్‌రెడ్డి,పలువురుమాజీప్రజాప్రతినిధులు,తదితర నాయకులు హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలుస్వీకరించి,అనంతరంఅన్నదానకార్యక్రమం లో పాల్గొన్నారు.











Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram